రామ్‌రాజ్ కాటన్
పంచెలు • చొక్కాలు • బనియన్లు

సంపుటి 7 • సంచిక 3 • జూన్ 2024 • వెల: ₹18/-

# తేటతెలుపు

తెలుగు మాసపత్రిక

భావనలు



# అన్వేషణ

ప్రత్యేక సంచిక

LINEN PARK®

SHIRTS • TROUSERS • FABRICS

By

RAMRAJ



# It's A Summer to Chill with Linen Park

Let the summer style roll and the cool breezes flow with Linen Park, pure linen shirts from Ramraj Cotton, your go-to choice for staying cool and stylish from sunup to sundown.



SCAN QR CODE FOR STORE LOCATION



రామ్‌రాజ్
కాటన్
పంచెలు • చొక్కాలు • బనియన్లు
జీవితంలో అందుకోవలసిన లక్ష్యాలు...
అందుకు మనం చేయవలసిన అన్వేషణ...
ఆ అన్వేషణ ఏవిధంగా ఉండాలి...
అన్నింటినీ అవగతం చేసే
అన్వేషణ
ప్రత్యేక సంచిక
అనే ఉపయుక్తమైన పుస్తకాన్ని మీకు అందించడాన్ని
గౌరవప్రదంగా భావిస్తున్నాము.

# గౌరవనీయులకు...

**నమస్కారం.**

అన్వేషణ లేకపోయినట్లయితే, మానవజాతి ఇతర ప్రాణులను దాటుకుని ఇంత దూరం పురోగమించివుండదు. చిన్నారుల నేత్రాలు కొత్త కొత్త విషయాలను నిత్యం వెదుకుతూనేవుంటాయి. చేతులు, కాళ్ళు అన్వేషణ లక్ష్యముతో ఎప్పుడూ చురుకుగా కదలాడుతూనేవుంటాయి. పిల్లల యొక్క ఒక్కొక్క ప్రయత్నం, అన్వేషణ యొక్క శ్రీకారం అని చెప్పవచ్చు. 'వెదకండి, మీకు దొరుకుతుంది'అనే బైబిల్ వాక్యం, ఒక విషయాన్నిగురించి తెలుసుకునేందుకు, అన్వేషణ యొక్క ఆవశ్యకతను గురించి చెబుతోంది.

సాధారణమైన కుటుంబంలో జన్మించి, అవిరళకృషితో అన్వేషించి, విజయశిఖరాన్ని చేరుకున్న ఒక పారిశ్రామికవేత్తకు వారసులు లేరు. ఒక పెద్ద పారిశ్రామిక సామ్రాజ్యాన్ని, తన తదనంతరం ఎవరు నిర్వహించ బోతున్నారనే ప్రశ్నకు తగిన జవాబు కోసం వెదకడం ప్రారంభించాడు. సరైన సమాధానాన్ని వెదికి పట్టుకోలేకపోతే, జీవితపర్యంతం ఎందు కోసం శ్రమించడం జరిగిందో, దానికి అర్థం లేకుండా పోతుందని భావించాడు. అదే ఆయన అన్వేషణకు శ్రీకారం.

నాయకత్వ లక్షణాలను కలిగిన ఉద్యోగుల కోసము వెదికాడు. అందరూ అతనిలాగానే సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి, కృషితో పైకెదిగి, సంస్థలో ముఖ్యమైన స్థానాలకు చేరుకున్నారు. వారిలో ఒకరిని ఎంపిక చేసి, బాధ్యతలను అతనికి అప్పగించాలని భావించాడు. ఆ విధంగా నాయకత్వ బాధ్యతకు అర్హత కలిగిన 30 మందిని తన గది లోకి పిలిపించాడు.

''మీలో ఒకరు, వచ్చే సంవత్సరములో ఈ పెద్ద సంస్థ యొక్క బాధ్యతలను స్వీకరించబోతున్నారు. మీలో ఎవరు సదరు అర్హతను కలిగినవారనే విషయమై ఒక పోటీ పెడుతున్నాను. మీ చేతులను చాపండి''అని అన్నాడు. అందరూ తమ సంతోషానందాలను దాచి పెట్టుకుని, గౌరవనీయులైన యజమాని చెప్పినట్లుగా అందరూ చేతు లను ముందుకు చాపారు. వాళ్ళందరికీ, మనిషికొక విత్తనాన్ని అందిం చాడు. ''ఈ విత్తనాలు శక్తివంతమైనవి. వీటిని మీరు, మీ ఇళ్ళల్లోని తొట్టెలలో నాటి, ఎరువు వేసి, నీళ్ళు పోస్తూ, చక్కగా పెంచాలి. వచ్చే సంవత్సరం ఇదేరోజు, మీరు నాటిన విత్తనం మొక్కగా పెరిగిన విష యాన్ని నాకు చూపించాలి. నెలనెలా ఆ విత్తనం పెరుగుదలకు మీరు చేసే ప్రయత్నాలను నాకు వ్రాతపూర్వకంగా పంపించాలి. ఈ విత్తనాల పెంపుదల గురించి ఎవ్వరూ ఎవరితోనూ మాట్లాడకూడదు. నా దగ్గర కూడ దానిని గురించి మాట్లాడకూడదు. ఆవిధంగా మాట్లాడితే ఉద్యోగం నుంచి తొలగించబడతారు''అంటూ వివరించాడు. ఆయన మాటలను శ్రద్ధగా విని, ఆయన ఆనతిని పాటించేందుకు సిద్ధమయ్యారు.

అందరూ సంతోషంతో విత్తనాలను తీసుకెళ్ళారు. 'ఒక విత్తనం వలన తమ భవిష్యత్తే మారిపోబోతోంది' అనే నమ్మకంతో విత్తనాలను నాటారు. ఆ యా ఉద్యోగుల కుటుంబసభ్యులు కూడ విత్తనాలు చక్కగా మొలవాలనుకుంటూ తగిన శ్రద్ధాభక్తులను చూపించారు.

వారిలో ఒకే ఒకరు నాటిన విత్తనం మాత్రం ఎంతగా ఎరువు వేసి పరామర్శించినప్పటికీ, ఎంతగా నీళ్ళు పోసినప్పటికీ మొలకెత్తనే లేదు. విత్తనం మొలిచి, చక్కగా ఎదిగేందుకు ఏమేమి చేయాలను కుంటూ పలు పుస్తకాలను చదివి, ఆ యా విషయాలను పాటించి నప్పటికీ ఎలాంటి ఫలితం లేదు. అతను మాత్రం కార్యాలయంలో శోకవదనంతో ఉండటాన్ని చూసిన మిగతా ఉద్యోగులు, అతను నాటిన విత్తనం మొలకెత్తలేదనే విషయాన్ని, అతను చెప్పకుండానే గ్రహించారు. అయితే, మిగతా వ్యక్తులు నాటిన విత్తనాలు చాలా చక్కగా పెరిగాయనే విషయం, వారి యొక్క సంతోషానందాలు, నడ వడికల ద్వారా తెలుసుకోవడం జరిగింది.

ప్రతి ఒక్కరూ 'సంస్థ బాధ్యతలను స్వీకరించబోతున్నాము'అనే ఆత్మవిశ్వాసంతో పనులను చేస్తుండటాన్ని చూసిన ఇతనికి మాన సిక ఆందోళన మొదలయ్యింది. తను దురదృష్టవంతుడననుకుంటూ వేదనపడసాగాడు. 'ఒక విత్తనాన్ని నాటడం, ఒక సంస్థను కార్యనిర్వ హణ చేయడం ఒకేవిధమైనదా? కార్యనిర్వహణకు సంబంధించి వేరే ఏదైనా పోటీ పెట్టినట్లయితే, ఖచ్చితంగా నేనే గెలిచేవాడిని' అంటూ గొణుక్కోసాగాడు. అయినప్పటికీ, తన యజమాని గురించి ఏమాత్రం తప్పుగా భావించలేదు.

రోజులు దొర్లిపోయాయి. అతను ఎటువంటి ప్రయత్నాలు చేసి నప్పటికీ ఎటువంటి ఫలితం లభించలేదు. అయితే తన ప్రయత్నాన్ని వదలకుండా, ఎరువును వేస్తూ, నీళ్ళు పోయసాగాడు. ఆ విషయా లను వ్రాతపూర్వకంగా యజమానికి తెలియజేస్తూనే ఉన్నాడు. పద కొండవ నెల ఆ విత్తనం మెల్లగా మొలకెత్తసాగింది. అయితే, 'ఈపాటికి మిగతావాళ్ళు నాటిన విత్తనాలు బాగా పెరిగి, పువ్వులను పుష్పిస్తూ ఉండొచ్చు. ఇప్పుడు ఇది మొలిచి కూడ ఏం ప్రయోజనం?'అనే విరక్తిభావన అతని మనస్సులో తలెత్తింది. అయినప్పటికీ, ఆ మొక్కను చక్కగా పరామర్శించసాగాడు.

ఒక సంవత్సరం ముగిసింది. అందరూ, తాము చక్కగా పెంచిన మొక్కలను యజమానికి చూపించేందుకు, తొట్టెలతోపాటు తీసుకుని వచ్చారు. ఒక నెలకు ముందే మొలిచిన ఆ మొక్కను యజమానికి చూపించేందుకు అతనికి సిగ్గుగా అనిపించింది. అయినప్పటికీ, ఒక సంవత్సరంపాటు, తన యొక్క నిరంతర ప్రయత్నాన్ని గురించి వివ రించి, తన ప్రయత్నం వివరాలను వ్రాతపూర్వకంగా యజమానికి

అందించాడు. మిగతావారందరికీ అతన్ని చూస్తే హేళనగా అనిపించింది. 'ఇతను తప్ప మనందరం మొక్కలను చక్కగా పెంచాము. ఇంతమందిలో ఒకరికి సంస్థ బాధ్యతలను అప్పజెప్పడానికి యజమానికి ఒక సవాలే. సరైన వ్యక్తిని ఎంపిక చేయడం ఆయనకు ఇంకా కొంత సమయం పట్టవచ్చు. ఏ విషయంలోనైనా త్వరగా నిర్ణయాన్ని తీసుకునే మన యజమాని, ఈ విషయంలో కొన్ని రోజులను తీసుకుని, తమ నిర్ణయాన్ని చెప్పవచ్చు' అంటూ అందరూ మాట్లాడుకోసాగారు.

అయితే, మొక్కలను పెంచినవారందరినీ తన గదిలోకి పిలిపించాడు ఆ యజమాని. ఎక్కువసేపు కొనసాగకుండా పది నిముషాలలో సమావేశం ముగిసింది. "11 నెలలపాటు మొలకెత్తని విత్తనాన్ని, చిన్న మొక్కలాగ పెంచి తీసుకొచ్చిన అతనే ఈ సంస్థ బాధ్యతలను వెంటనే స్వీకరించబోతున్నాడు" అంటూ యజమాని ప్రకటించాడు. మరుసటిరోజే అతను పదవీ బాధ్యతలను స్వీకరించడం జరిగింది. అంతకంటే అందరినీ విభ్రాంతికి గురిచేసిన విషయం, మిగతా 29 మంది ఉద్యోగులను, ఉద్యోగాల నుంచి తొలగించడం జరిగింది.

"చక్కగా మొక్కలను పెంచిన మమ్ములను ఎందుకు దండిస్తున్నారు?" అంటూ వారు ప్రశ్నించగా, "ఎటువంటి సవాలు ఎదురైనప్పటికీ, దానిని ఎదుర్కొని, సంస్థను విజయపథంలో నడిపించే వ్యక్తినే నేను వెదికాను. అందుకోసమే ఒక సంవత్సరకాలాన్ని కేటాయించాను. కొన్నివేలమంది కార్మికుల శ్రమతో, వాడకందారుల ఆదరణతో, గంభీరముగా ఎదిగి నిలిచిన ఈ సంస్థను, ఋజువర్తనతో ముందుకు నడిపించగల ఒక వ్యక్తి కోసం ఈ పరీక్షను పెట్టాను. ఎలాగ అని అడుగుతున్నారా? నేను 30 మందికి అందించినవి, 11 నెలల తరువాత మొలకెత్తే విత్తనాలను. అదేసమయంలో 11 నెలలపాటు వాటిని చక్కగా పరామర్శించినప్పుడే అవి పెరుగుతాయి. నేను నమ్మిన వ్యక్తులలో ఒకరు మాత్రమే, ఆ విత్తనం మొలకెత్తేందుకు తగిన పద్ధతులను వెదికి, వెదికి దానిని చక్కగా ఎదిగేవిధంగా చేశాడు. మిగతా వారు వేరు విత్తనాలను నాటి, అవి మొలకెత్తిన పిదప తీసుకొచ్చారు. అవి నేను ఇచ్చిన విత్తనాలేనని నన్ను నమ్మించడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు.

పదవిని అందుకోకముందే నిజాన్ని, నిజాయితీని వదిలేశారు. ఇటువంటి వ్యక్తులు సంస్థ ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పుడు స్వార్థచింతనతో ప్రవర్తిస్తుంటారు. ఇతను మాత్రమే తన ప్రయత్నాన్ని వదలకుండా, పలు పుస్తకాలను చదివి, నేనిచ్చిన విత్తనాన్ని చక్కగా మొలిచే విధముగా చేశాడు. నిజాయితీతో, ప్రతిభావంతముగా మన సంస్థను ముందుకు నడిపించగల వ్యక్తి కోసమే నేను ఈ పరీక్షను పెట్టాను" అంటూ ముగించాడు సదరు యజమాని.

ఈ కథను చదివినప్పుడు, అందులోనున్న 'తనకు తదనంతరం ఎవరు?' అనే ప్రశ్నకు సంబంధించిన అన్వేషణ వినూత్నంగా ఉంది. చిక్కుముడులతో కూడుకున్నదే మానవ జీవితం. అన్వేషణే ఆ చిక్కుముడులను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తుంటుంది. అన్వేషణలేనివారు ఒకేచోట స్తబ్ధంగా ఉండిపోతుంటారు. అన్వేషణ చేస్తుండేవారు కొత్త కొత్త విషయాలను తెలుసుకుంటుంటారు. కాబట్టి ఇకపై కొత్త కొత్త అనుభవాలను వెదుకుదాం. నిరంతర కృషితో, వెనక్కి తగ్గని అన్వేషణతో పురోభివృద్ధివైపు సాగుతూ, విజయాన్ని అందుకుందాము.

**గురుకృప,**
**మీ క్షేమాన్ని కోరుకుంటూ,**

**కె.ఆర్. నాగరాజన్**
**వ్యవస్థాపకులు - రామ్‌రాజ్ కాటన్.**






రోగంతో బక్కచిక్కిపోయిన ఓ కుక్కపిల్లను చంపేందుకు పరుగులు పెట్టుకుంటూ వచ్చింది ఒక తోడేలు. ప్రాణాలను దక్కించుకునేందుకు పరుగులు పెట్టిన కుక్కపిల్ల, అడవిలోకి పరుగులు పెడుతూ, ధ్యానములోనున్న ఒక మునీశ్వరుని దగ్గర శరణుజొచ్చింది. మునీశ్వరుడు తన తపోబలంతో ఆ కుక్కపిల్లను తోడేలుగా మార్చేశాడు. బలవంతమైన తోడేలుగా మారిపోయిన ఆ కుక్కపిల్ల, తనను చంపేందుకు వచ్చిన తోడేలును తరుమగొట్టింది.

కాసేపట్లో ఒక ఏనుగు ఆపైపుకు వచ్చింది. తోడేలుగా మారిన కుక్కపిల్లను తొక్కేందుకు వచ్చింది. వెంటనే మునీశ్వరుడు దానిని ఏనుగులాగ మార్చేశాడు. దీనిని చూడగానే అటుగా వచ్చిన ఏనుగు, వచ్చిన దారినే వెనక్కి వెళ్ళిపోయింది. ఆ తరువాత ఒక చిరుతపులి వచ్చింది. అది ఏనుగుపైకి దూసుకుని రావడంతో, అది మునీశ్వరుడిని మరలా శరణు వేడింది. వెంటనే మునీశ్వరుడు దానిపై తీర్థపు నీళ్ళు చల్లి చిరుతపులిలాగ మార్చేశాడు. ఈ చిరుతపులిని చూసిన ఆ చిరుతపులి 'వీడు మనవాడే కదా!'అనుకుంటూ వెనక్కి వెళ్ళిపోయింది. చిరుతపులిని చంపేందుకు ఒక పులి వచ్చింది. వెంటనే మునీశ్వరుడు దానిని పులిలాగ మార్చేశాడు. పులిని చంపేందుకు సింహం వచ్చింది. వెంటనే పులిని సింహంలాగ మార్చేశాడు.

# దేనిని మీరు అన్వేషిస్తున్నారు?



సింహంలాగ మారిపోయిన బక్కచిక్కిన ఆ కుక్కపిల్ల మనస్సులో ఒక విపరీతమైన భావన. 'ఇకమీదట మనం సింహంలాగానే ఉండాలి. ఒకవేళ ఈ ముని, మరలా నన్ను కుక్కలాగ మార్చేస్తే, మరలా నానా తిప్పలు పడకతప్పదు. కాబట్టి ఇతడిని చంపేస్తే, నేను సింహంలాగానే ఉండిపోవచ్చు'అని భావించి, అతడిపై దాడికి సిద్ధపడింది. ఈ విషయాన్ని గ్రహించిన మునీశ్వరుడు, దానిపై తీర్థపునీళ్ళను చిలుకరించి, ''పో...కుక్క''అని తరుమగా, అది మరలా కుక్కపిల్లగా మారిపోయి, ఏడ్చుకుంటూ వెళ్ళిపోయింది.

ఆ కుక్కపిల్ల అన్వేషణ సక్రమమైన మార్గంలో లేనందున, అది మరలా ప్రారంభించిన చోటుకే వచ్చింది. 'జీవితంలో మనం దేనిని వెదుకుతున్నాము?'అనే ప్రశ్నకు తగిన జవాబు తెలిసివుండాలి. నిరంతర అన్వేషణే మన జీవితం. చిన్న వయస్సు నుంచే ఈ ప్రపంచంలో జీవితానికి సంబంధించిన చదువు, ఉద్యోగం, డబ్బు, పెండ్లి, ఇల్లు, పిల్లలు, వాళ్ళ యొక్క అవసరాలు అంటూ కొనసాగుతూ, పదవీ విరమణ వయస్సులో 'ఇప్పుడు మనం దేనిని వెదుకబోతున్నాము?' అనే విరక్తి భావన తలెత్తుతుంటుంది.

ఒక్కొక్క సమయంలో మన అన్వేషణ మారుతూనేవుంటుంది. వస్తువులను, వసతి సౌకర్యాలను వెదుకుతున్నప్పుడు, అవి మనకు సంతృప్తిని అందించడం లేదు. ఒకటి లభించగానే, 'ఇంతకంటే పెద్దది ఇంకొకటి కావాలి'అంటూ మన మనస్సులో ఓ భావన తలెత్తుతుంటుంది. ఆ భావన తలెత్తిన మరుక్షణమే, మానసిక తృప్తి కనుమరుగైపోతూ ఉంటుంది.

కొన్నివేల సంవత్సరాలకు ముందు, గుహలలో జీవించిన మన పూర్వీకులు ఈ విధమైన అన్వేషణ చేయలేదు. నాగరికత గుర్తింపుగా ఆ మనుషులు వెదికినది

ప్రశాంతతను మాత్రమే! 'ఏ సమయంలో, ఏ క్రూరజంతువు మనలను చంపేస్తోందో?' అనే భయంతో, గుహలలో, చెట్లపై జీవితాలను గడిపినవారు, ఆ భయాన్ని పోగొట్టే ప్రశాంతమైన జీవితం కోసం ఆశపడ్డారు. రాళ్ళతో ఆయుధాలను తయారుచేసుకున్నారు, ఆ తరువాత లోహాలను ఉపయోగించారు. జంతువులతో పనులను చేయించడం మొదలుపెట్టారు. అడవిని వ్యవసాయ భూములుగా మార్చేశారు. వ్యవసాయాన్ని చేయడం ప్రారంభించారు. ఇళ్ళను నిర్మించుకున్నారు. ఒక్కొక్కస్థాయిలో నాగరికతను అందుకున్నారు. ప్రశాంతమైన జీవితం కోసమైన అన్వేషణ, నాగరికతకు చేరవేసింది.

ప్రస్తుతం మనం ప్రశాంతతను దాటి, పలు సౌకర్యాలను వెదకడంలో జీవితం మరింత క్లిష్టంగా మారిపోతోంది. సంతోషం, ప్రశాంతత, ఆత్మతృప్తి మొదలైనవాటిని అన్వేషిస్తోన్నవారు, వాటిని పొంది ప్రశాంతంగా జీవిస్తున్నారు. ఇతరులకు మానసిక తృప్తి లభించడం లేదు. వారు అన్వేషణను కొనసాగించటం లేదు.

అన్వేషణే మనకు పలువిధాలైన సౌకర్యాలను తీసుకునివచ్చింది. ఎద్దులబండి వేగం తగినంతగా లేదని భావించినప్పుడు, నీటి ఆవిరి యంత్రాన్ని కనిపెట్టడం జరిగింది, రైలు వచ్చింది. బస్సు వచ్చింది. చివరకు విమానం కూడ వచ్చింది. గత తరంవారు చేతులతో చేసిన పనులను చేసేందుకు ప్రస్తుతం యంత్రాలు వచ్చేశాయి. శాస్త్రవేత్తల అన్వేషణ ద్వారానే వీటిని అందించడము జరిగింది. వారికి ఇది అత్యంతావశ్యకం. అయితే సాధారణ వ్యక్తులకు ఇటువంటి అంతం లేని అన్వేషణ అవసరం లేదు.

దేనిని వెదుకుతున్నామనే విషయాన్ని గురించి తెలియనివారు, దేనిని గురించి తెలుసుకోవడం లేదు. 'మనం ఎవరము? మనం ఏమి చేస్తున్నాము? దాని యొక్క ఫలితాలు ఏమిటి? ఇటువంటి అన్వేషణ ప్రతి ఒక్కరిలో ఉండాలి' అని తత్త్వవేత్త సోక్రటీజ్ చెప్పాడు. జీవితంలో మనకు ఏది ఒక పెద్ద సవాలుగా ఉంది? ఏది మనలను బలహీనులుగా మార్చేస్తోంది? ఏది మనలను బలవంతులుగా మార్చేస్తుంటుంది? దేని ద్వారా విజయాన్ని సాధించవచ్చు? ఈవిధంగా ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఈవిధంగా చేయడం వలన జీవితం అర్థవంతమైనదిగా మారిపోతుంటుంది.



ఆపిల్ సంస్థను స్థాపించిన స్టీవ్‌జాబ్స్ దీనినే వేరే వాక్యాలతో చెప్పడం జరిగింది. 'గతంలో మనం ఎలాగ ఉన్నామనే విషయాన్ని పరిశీలించడం ద్వారా, మనకు తగిన అత్యుత్తమ భవిష్యత్తును, మనం రూపొందించుకోగలము. జీవితం అనే మాయాజాల పజిల్‌కు మనం తగిన జవాబును వెదకాలి. మన ధైర్యం, ప్రయత్నం, ప్రతిభ మొదలైనవాటి ద్వారా దానిని చేసేందుకు కుదురుతుంది' అని వివరించాడు స్టీవ్ జాబ్స్.

మనుషులకు ప్రధానంగా కావలసినది ఆహారం, ఇల్లు మరియు దుస్తులు. జీవితానికి సంబంధించిన భద్రత కోసం ఒక ఉద్యోగం లేక వ్యాపారం తప్పనిసరి. ప్రశాంతంగా ఉండేందుకు ఒక ఇల్లు కావాలి. సామాజిక భద్రత కోసం బంధుమిత్రులు అవసరం. ప్రేమను పంచే జీవితసహచరి, ఆప్యాయతానురాగాలను పంచుతుండే కుటుంబం కావాలి. మనిషి ఒక సామాజిక జంతువు. ఇవన్నీ ఉండటం వలననే మనిషి వేరొక మృగంలాగ మారిపోలేదు. వీటన్నింటినీ దాటి సామాజిక అంతస్తుకోసం అతనికి కొన్ని మర్యాదలు అత్యంతావశ్యకం. వ్యక్తిగత జీవితంలో తృప్తి పొందేందుకు ప్రశాంతత, జ్ఞానసంపద, ప్రేమాభిమానాలు తప్పనిసరి. ఒకరి యొక్క అన్వేషణలో ఇవన్నీ లభించినట్లయితే, అదే పరిపూర్ణమైన జీవితం. ●




# సహచరి కోసం అన్వేషణ!



**ప్ర**తి ఒక్కరూ వెదుకుతుండేది, తమకు తగిన ఒక తోడు కోసమే! 'తనతో ఉండటం భద్రత, తనతో మాట్లాడుతున్నప్పుడు సంతోషం పొంగిపొర్లుతుంటుంది. తను, నా ప్రక్కనేవుంటే ప్రశాంతంగా ఉంటోంది'అనే విధంగా తోడునీడగా ఉంటుండేవారి కోసమే అందరూ ఎదురుచూస్తుంటారు. జీవిత సహచరి, స్నేహితులు, దగ్గరి బంధువులు, కుటుంబ సభ్యులు అంటూ వారు ఎవరైనా ఉండొచ్చు.

అందరూ విజయాన్ని వెదుకుతుంటారు. డబ్బులను వెదుకుతుంటారు. అయితే, ఇటువంటి విషయాలు అందివ్వని, ఒక విధమైన ప్రశాంతతను ఒక ఆప్తమిత్రుడు (మిత్రురాలు) అందిస్తుంటారు. ఎంతో డబ్బులను సంపాయించిన వ్యక్తులు కూడ, దానిని ఒక ప్రక్కన పెట్టి ప్రశాంతతను వెదుక్కుంటూ పయనం చేయడాన్ని మనం చూస్తూనేవున్నాము. మంచి తోడు దొరిగినట్లయితే, వారు ఈవిధంగా వెదుక్కోవలసిన అవసరం ఉండదు.

# అర్థాన్ని వెదుకుతున్నారు!



**'నే**ను ఈ జీవితాన్ని ఎందుకోసం జీవిస్తున్నాను? నేను ఏం చేయాలనుకుంటున్నాను?' అంటూ జీవితపు అర్థాన్ని వెదుకుతుంటారు పలువురు. ప్రేమాభిమానాలను పంచుకోవడం, ఇతరులచే అభిమానించబడటం, ఏదో ఒకటి సాధించాలని తపిస్తుండటం, ఒక విషయాన్ని మార్చేందుకు ప్రయత్నించడం అంటూ ఒక్కొక్కరి జీవితానికి ఒక కారణం ఉంటుంది. ఆ కారణాన్ని వెదికి, దానిప్రకారం జీవించడమే అర్థవంతమైన జీవితం.

రోజూ ఉదయాన్నే నిద్ర లేవగానే, ఆదరాబాదరాగా సిద్ధమై, పనిచేసే చోటుకు చేరుకుని, ఒకే విధంగా ఉంటుండే పనిని జీవితపర్యంతం చేస్తూ, ఎటువంటి ఆసక్తి లేకుండా భోజనం చేసి, దుస్తులను ధరించి, విధిపై నిందారోపణ చేస్తూ జీవిస్తుండేవారికి ఎటువంటి అన్వేషణ ఉండటం లేదు. వారు మానసికతృప్తిని పొందడం లేదు. కాబట్టి అన్వేషణను కొనసాగిస్తూ, జీవితాన్ని అర్థవంతమైనదిగా మార్చేసుకోవాలి.


# స్థిరమైన జీవితం!

**'జీ**వితంలో ఎప్పుడు సెటిల్ అవుతావు?' నేటి యువతను, ఈ ప్రశ్న ఆందోళనపరిచేవిధంగా, వేరే ఏ ఒక్కటీ ఆందోళన పరుచదు. ఎందుకంటే, ఏ వయస్సులో ఆవిధంగా ఒక స్థిరమైన, ప్రశాంతమైన జీవితం లభిస్తుందనే విషయం పలువురికి తెలియడం లేదు.

ఎన్నో పోటీల మధ్య ఒక ఉత్తమమైన పాఠశాలలో చేరి, మంచి మార్కులను సాధించి, అత్యుత్తమ కళాశాలలో చేరి, క్యాంపస్ ఇంటర్వ్యూలో ఒక మంచి ఉద్యోగాన్ని పొంది, లక్షల రూపాయల జీతాన్ని పొందినప్పటికీ, సెటిల్ అయ్యామనే తృప్తి పలువురికి లభించడం లేదు. ఒక పనిలో చేరినప్పటికీ, దానిని దక్కించుకోవడానికి ఇంకా చదువుతూనేవుండాలి. నిత్యం ఏర్పడుతుండే మార్పులను అవగతం చేసుకుంటుండాలి. తరువాతి తరంతో ఎదురయ్యే పోటీలకు సిద్ధపడాలి. 'మనకంటే ప్రతిభావంతులు ఒక్కొక్క సంవత్సరం వస్తూనే వున్నారు'అనే భావనే వారిని ఆందోళనాభరితులను చేస్తుంటుంది. ఈ విషయమే పలువురి ప్రశాంతతను చెడగొడుతుంటుంది. స్థిరమైన జీవితాన్ని వెదకమని చెబుతుంటుంది. అందుకు తగిన అన్వేషణను చేయవలసి ఉంటుంది. తద్వారా స్థిరమైన జీవితం లభిస్తుంటుంది.



# అంగీకరిస్తారా?



మనిషి మనస్సు అంగీకారం కోసం అల్లాడిపోతుంటుంది. 'మీవలె ఒకరిగా నన్ను అంగీకరిస్తారా?'అంటూ తన చుట్టూవున్న వ్యక్తులను ఒక్కొక్కరూ మానసికంగా అభ్యర్థిస్తుంటారు. అటువంటి అంగీకారమే పలువురి అన్వేషణగా ఉంటోంది. ఒకరి యొక్క వసతిసౌకర్యాలు, ఆకృతి, సామాజిక అంతస్తు, అతని యొక్క కీర్తి ప్రతిష్ఠలు మొదలైనవాటిని ఒక ప్రక్కనపెట్టి, అందరినీ సమానంగా గౌరవించే లక్షణం ఇక్కడ లేదు.

పాఠశాల ప్రాయంనుంచే ఈ వివక్ష మొదలవుతోంది. బాగా చదువుతుండే విద్యార్థులు చివరి బెంచీ విద్యార్థులతో కలసిపోవడం లేదు. కళాశాలకు సంబంధించి, బాగా చదువుతుండే విద్యార్థులకోసం ప్రత్యేక మైన కళాశాలలు వచ్చేశాయి. ఒకరు చదివిన కళాశాలనుబట్టి, అతని యొక్క అర్హతను మదింపు చేస్తు న్నారు. ఆ తదనంతరం ఉద్యోగం, వైవాహిక జీవితం అంటూ అన్నిచోట్ల ఈ వివక్ష పెరుగుతూనే ఉంది. ఆ వివక్షతను దాటి, గౌరవించబడుతున్నప్పుడు, వీరి యొక్క ఆతృత సద్దుమణిగిపోతుంటుంది. అయితే వివక్షతను పట్టించుకోకుండా, ముందుకు సాగుతున్నప్పుడు అభివృద్ధిపథంవైపుకు చేరుకోవచ్చు.

# అన్వేషణను రేకెత్తించే ఆశలు!

ఒక్కొక్కరూ తమ జీవితాలను సౌకర్యవంతంగా చేసుకునేందుకు పలు రకాలైన వస్తువులను వెదికి వెదికి కొనుక్కో వలసిన కాలం ఇది. వాహనంతో మొదలుపెట్టి, ఇంటికి కావలసిన ఏ.సి., వరకు, ప్రశాంతమైన జీవితానికి అవసరమయ్యే సౌకర్యాలు అధికం. ఈ వస్తువులపట్ల గల ఆశే పలువురి యొక్క అన్వేషణకు ప్రధాన కారణం. ఆశించని మనుషులు ఒకేచోట స్తబ్ధంగా ఉండిపోతున్నారు. ఆశతో ఉంటుండే మనుషులు అసురవేగంతో వెదికి వెదికి వస్తువులను సేకరించు కుంటున్నారు. ఒక వస్తువును అందుకున్న తరువాత మరో వస్తువుకోసం ఆశపడుతుంటారు.

# అన్వేషణ యొక్క రిలే రేస్!

చెట్టుపైకి వచ్చి వాలే పక్షి, అక్కడే ఉండిపోవడం లేదు. ఒక కొమ్మ నుంచి ఇంకొక కొమ్మకు ఎగురు కుంటూ వెళుతుంటుంది. ఇంతకీ ఏ చెట్టుపై దానికి తగిన ఆహారం ఉండదు. ఏ చెట్టుపై ప్రమాదాలు ఎదురు పడవు. నిముష నిముషానికి ఒక చెట్టు నుండి ఇంకొక చెట్టుపైకి ఎగురుతూ వెళ్తుండే పక్షిలాగ, కొంతమంది అన్వేషణ ఉంటుంటుంది. కష్టించి వెదుకుతూ ఏదో ఒక దానిని అందుకుంటుంటారు. ఆ మరుక్షణమే వారి యొక్క లక్ష్యంగా ఇంకొకటి ముందుకొస్తుంటుంది. ఇదే అభివృద్ధిని అందిస్తుంటుందని పలువురు వాదిస్తుం టారు. వారి యొక్క వాదనలో ఏమాత్రం వెనక్కి తగ్గనే తగ్గరు.





అది నిజమే. నేర్చుకోవడం, నేర్చుకున్నదానితో పురోభివృద్ధిని సాధించడమే జీవితం యొక్క లక్ష్యం. అయితే అది ఎటువంటి అభివృద్ధి అనే విషయాన్నిపట్టిం చుకోవాలి. శిఖరాగ్రాన్ని చేరుకున్న వ్యక్తి అక్కడే ఉండి పోవడంలో అర్థం లేదు. అతను అక్కడ్నుంచి క్రిందికి దిగిరాక తప్పదు. అయితే, ఆ శిఖరాగ్రాన్ని చేరుకోవడం వలన లభించిన సంతోషాన్ని అతను నిరంతరంగా అను భవించాలి. అతని యొక్క ఇంకొక లక్ష్యం ఇంకొక శిఖ రాగ్రాన్ని చేరుకోవడంలాగ ఉండాలి. ఈవిధంగా ప్రయ త్నాలను చేస్తూ, అన్వేషణ కొనసాగిస్తున్నప్పుడు, మాన సికతృప్తి లభిస్తుంటుంది. అదే సమయంలో అతని యొక్క నిరంతర ప్రయత్నం కొనసాగుతూనే ఉంటుంది. ●

# ఈరోజు అన్వేషించండి!



“వెదుకు...వెదుకు...వెదుకుతూనేవుండు, వెదికితే దొరకనిది అంటూ ఏదీ లేదు'అంటూ ఒక చలనచిత్రంలో కథానాయకునితో ఇంకొకరు చెబుతూనేవుంటాడు. వెదుకుతోన్న ఒక విషయం ఏమాత్రం ఎదురుచూడనివిధంగా లభించినట్లయితే, అది సంతోషాన్ని అందిస్తుంది. చాలాకాలముపాటు అన్వేషణ తరువాత విజయాన్ని రుచించడం సుఖము. వెదుకుతుండే వారికే ఏదైనా దొరుకుతుంటుంది. ఆ తరువాత చూసుకుందామని అన్వేషణను వాయిదా వేస్తుండేవారి గడప ముందుకు విజయాలు రావడం లేదు. నిరంతర అన్వేషణే విజయపథంవైపు పిలుచుకెళుతుంటుంది.

ఒక్కొక్కరోజు అన్వేషణను కొనసాగించేందుకు కొన్ని సూచనలు :



- ఒక చలనచిత్రంలో హాస్యనటుడు 'నేను ఎక్కడ, ఎలాగ ఉండవలసిన వాడినో తెలుసా?'అని అంటాడు. పలువురు ఈవిధంగానే ఉంటుంటారు. 'అదిగనుక జరిగివున్నట్లయితే, ఈరోజు నేను ఇలాగ ఉండేవాడినా?'అంటూ గొణుగుతుంటారు. సరైన చదువును ఎంపిక చేసుకోలేకపోవడం, సరైన పనిని తీర్మానించుకోలేకపోవడం, ధరలు తక్కువగా ఉన్నప్పుడే ఇల్లు, ఇళ్ళ స్థలం, నగలు కొనకుండా ఉండిపోవడం...ఈవిధంగా గొణిగేందుకు వేయిన్నొక్క కారణాలు ఉంటుంటాయి. ఈ గొణుగుడుల వలన ఏమీ జరుగదు. కాలచక్రంపై కూర్చుని, గతించిన కాలాన్ని వెదికి పట్టుకుని, తీర్చిదిద్దేందుకు ఎవరివలన కుదరదు. మన అన్వేషణ భవిష్యత్తు గురించి ఉంటుండాలి.
- గతంలో చేసిన తప్పులే కొందరి మనస్సులలో నిండిపోతుంటాయి. ఒక అపజయాన్ని తలుచుకుంటూ జీవితాన్ని మనుషులు, సదరు అపజయానికి సంబంధించిన సందర్భంలోనే మాటిమాటికీ జీవిస్తున్నారు. నెరవేరని కలను తలచుకుంటూ ఆతృత పడుతుండేవారు, ఆ నిరాశావహమైన కలనే మాటిమాటికీ చూస్తుంటారు. ఎవరో ఒక దూరపుబంధువు వాగిన అమర్యాదకరమైన పదాన్ని తరచుగా గుర్తుతెచ్చుకుంటుండే వ్యక్తులు, ఆ పదాన్నే మాటిమాటికీ వింటుంటారు. ఇది సదరు వ్యక్తులను మరింతగా కృంగదీస్తుంటుంది. నాలుగు చక్రాల వాహనాలలో వెనక్కి వెళ్ళేందుకు రివర్స్ గేర్ ఉంది, జీవితంలో అది లేదు. కాబట్టి వెనక్కి వెళ్ళేందుకు ఆశించవద్దు.
- గతకాలపు చేదుఅనుభవాలలాగ, యువప్రాయపు తీపి గురుతులు కూడ ఒక స్థాయికి మించి అవసరం లేదు. 'నాకు లభించినవిధంగా తీయనైన బాల్యప్రాయం ఎవ్వరికీ లభించివుండదు. నన్నెంతగానో ముద్దు చేసి పెంచారు'అని భావించడం సంతోషానందాలను అందిస్తుంటుంది. అయితే వెనువెంటనే 'చిన్నారిలాగానే ఉండివుండొచ్చు, ఎందుకు పెరిగానో? ఎటువంటి సమస్యలను ఎదుర్కోవలసి వస్తోందో తెలుసా?'అనే భావన తలెత్తుతుంటుంది. పాఠశాలప్రాయం, యువప్రాయం అంటూ దేనిని గురించి ఆలోచించినప్పటికీ, ఇటువంటి భావనల నుంచి తప్పించుకునేందుకు కుదరదు. కొన్ని నిముషాల సంతోషం అక్కర్లేదు, కొన్ని నిముషాల ఆతృత కూడ వద్దు.
- గతకాలాన్ని తలచుకుంటూ పగటి కలలను కంటుండేవారు, వర్తమాన కాల సమయాన్ని వృథా చేస్తుంటారు. ఈ నిముషంలో చేయవలసినదానిని చేసినప్పుడు మాత్రమే ప్రస్తుతపు పనిని ముగించేందుకు కుదురుతుంది. అదే ప్రశాంతమైన జీవితానికి ఉత్తరవాదము అందిస్తుంటుంది. కుటుంబసభ్యులు, అప్పును చెల్లించేందుకు నెలసరి వాయిదా, పాఠశాల మరియు కళాశాల ఫీజులు





అంటూ ఎన్నెన్నో సమస్యలను సంభాలించవలసిన సమయంలో గతకాలాన్ని గురించిన పగటికలలు అనవసరం. గతించిన కాలాన్ని గురించే అధికంగా ఆలోచిస్తుండేవారు వర్తమానకాలానికి సంబంధించిన శక్తిని కోల్పోతున్నారు.

ఎందుకు, ఎప్పుడు...ఈ రెండు ప్రశ్నలే పలువురి ప్రశాంతతను చెడగొడుతుంటాయి. 'నాతోపాటు చదివిన చాలామందికి మంచి ఉద్యోగాలు లభించి, జీవితంలో ప్రశాంతంగా స్థిరపడ్డారు. నాకు మాత్రం తక్కువ జీతంతో సాధారణమైన ఉద్యోగం దొరికింది, ఎందుకు?' ఈ ప్రశ్న పలువురి మనస్సులను శూలంలాగ పొడుస్తుంటుంది. 'నాతోపాటు పని చేస్తుండేవారిలో పలువురు సొంతింటిని నిర్మించుకున్నారు. నేనెప్పుడు ఇంటిని నిర్మించుకుంటాను?' ఈ ప్రశ్నకు జవాబు తెలియక పలువురు వేదన చెందుతుంటారు. ఒక విత్తనం మొలకెత్తి, చిగురించి, బ్రహ్మాండమైన చెట్టుగా పెరగడానికి ప్రకృతి యొక్క కరుణే కారణం. అయితే, ఆ విత్తనం యొక్క ప్రయత్నాన్ని తక్కువగా అంచనా వేసేందుకు కుదరదు. ప్రయత్నం చేయకుండా ప్రశ్నలను మాత్రం అడగడంలో అర్థం లేదు.



కొన్ని పథకాల సమిష్టి లెక్కే ఒకరి యొక్క భవిష్యత్తుగా ఏర్పడుతోంది. శారీరక బరువును తగ్గించుకోవాలని ఆలోచిస్తే, దానిని ఒకే ఒకరోజులో తగ్గించుకునేందుకు కుదరదు. ప్రతిరోజూ కఠినమైన శారీరకవ్యాయామాన్నిచేస్తూ, ఆహారంవిషయంలో తగిన జాగ్రత్తలను పాటిస్తూ, ఒక్కొక్క మెట్టుగా ఒక లక్ష్యాన్ని అందుకోవాలి. కొత్తగా ఏదైనా ఒక విషయాన్ని నేర్చుకోవడం, ఇల్లు కట్టుకోవడం, ఉద్యోగానికి సంబంధించి పదోన్నతి అంటూ అన్నింటికీ పథక రచన అత్యంతావశ్యకం. అన్వేషిస్తుండేవారే స్పష్టంగా పథక రచన చేస్తుంటారు.

ఒకరు తనను తాను దారుణంగా అవమానపరుచుకునేందుకు చేస్తుండే ఒక విషయం, ఇతరులతో పోల్చుకోవడం. అది కూడ కొంత మంది తప్పుగానే పోల్చుకుంటుంటారు. 'ప్రక్కింటాయన కారును కొన్నాడు. నేనేమో ఇంకా పాత మోటర్‌సైకిల్‌నే నడుపుతున్నాను' అంటూ ప్రక్కింటాయన కారును చూస్తూ ఈర్ష్యపడుతుంటారు. ఈవిధముగా ఇతరుల దగ్గరున్న కొన్ని కొన్ని వస్తువులు కొంతమందిని వేదనాభరితులుగా చేస్తుంటాయి. అన్వేషణ చక్కగా చేస్తుండేవారు, ఈ విషయాన్ని ఇంకొక విధంగా ఆలోచిస్తుంటారు. 'ప్రక్కింటాయన కారును ఎలా కొనగలిగాడు? మనం రోజూ 8 గంటలపాటు శ్రమిస్తుండగా, అతను 10 గంటలపాటు శ్రమిస్తున్నాడు. వారాంతంలో మనం విశ్రాంతి తీసుకుంటుండగా, అతను - తన పనికి సంబంధించి కొత్త కోర్సులో చేరి, నేర్చుకుంటున్నాడు.' ఈవిధంగా ప్రక్కింటి వ్యక్తి కృషిని చూస్తుండే కళ్ళకు, త్వరితంగా కారును కొనుక్కునేందుకైన మార్గం సుగమం అవుతుంటుంది.

అన్వేషణలో స్పష్టతను కలిగివుండేవారు, ఈ లెక్కలో స్తబ్దంగా ఉండిపోవడం లేదు. వారు, అపజయాలతో కృంగిపోవడం లేదు. విజయాన్ని ఆర్భాటంగా ప్రదర్శించుకోవడం లేదు. 'ఒక అపజయం అనేది ఈ నిముషంలోని ఫలితం మాత్రమే, దానిని ఖచ్చితంగా మార్చేయవచ్చు'అనే విషయాన్ని వారు అర్థం చేసుకుంటుంటారు. 'విజయం అనేది ఈ సమయానికి చెందిన సాధన మాత్రమే. మనం దానిని గురించే ఆలోచిస్తూవుంటే వేరే ఏ పనిని చేసేందుకు కుదరదు'అంటూ వారు గ్రహిస్తుంటారు. వరుసగా విజయాలను అందుకోవడం మాత్రమే సంతోషాన్ని నిరంతరంగా అందిస్తుంటుంది అనే విషయాన్ని గ్రహించి అన్వేషణను కొనసాగిస్తుంటారు. ఆ అన్వేషణలో వారు ఏమాత్రం వెనక్కి తగ్గడం అంటూ ఉండదు. వారి యొక్క అన్వేషణ ఎదుటివారికి స్ఫూర్తిదాయకంగా ఉంటుంటుంది. ●


# వెదకండి దొరుకుతుంది!


**తాము వెదకినదానిని పొందిన నలుగురి జీవితాలలో ఎదురైన సంఘటనలు, మనకు చాలా విషయాలను నేర్పిస్తాయి...**

ప్రపంచంలో అత్యుత్తమ రచయితల్లో ఒకరుగా పేరుగాంచిన వ్యక్తి పాల్లో కొయ్‌లా. నేడు ఆయన ఏమి వ్రాసినప్పటికీ, అది ప్రపంచవ్యాప్తంగా నూటికి పైబడిన భాషలలోకి అనువాదం చేయబడుతోంది. ఆయన వ్రాసిన 'రసవాది' నవల ప్రపంచ ప్రసిద్ధి చెందింది. వ్రాయడంలో వినూత్నమైన పోకడ, చదివి ముగించగానే ఒకరికి లభిస్తుండే ఆత్మవిశ్వాసం అంటూ ఆ గ్రంథం ఏవో మాయలను చేస్తుందని ఆయన నమ్మాడు.

30 సంవత్సరాలకు ముందు, ఆ పుస్తకం ప్రప్రథమంగా ముద్రించబడినప్పుడు, మొదటివారంలో ఒకే ఒక పుస్తకం మాత్రం అమ్ముడుపోయింది. ఆ పిదప, ఆరునెలల తరువాత రెండవ పుస్తకం అమ్ముడుపోయింది. ఒక సంవత్సరం గడిచిపోయింది. కొనేందుకు ఏ ఒక్కరూ ముందుకు రాలేదు. నమ్మకాన్ని కోల్పోయిన ప్రచురణకర్త పుస్తక విక్రయ ఒప్పందాన్ని రద్దు చేసుకున్నాడు. అయితే పాల్లో కొయ్‌లా నమ్మకాన్ని కోల్పోలేదు. కొన్ని సంవత్సరాల వెదుకులాట తదనంతరం, వేరొక సంస్థ ద్వారా ఆ పుస్తకాన్ని అమ్మకానికి పెట్టడం జరిగింది. ఆ పుస్తకం మెల్లమెల్లగా ప్రజాదరణకు నోచుకుంది. ఆ పుస్తకాన్ని చదివిన పాఠకులు ప్రశంసల వర్షాన్ని కురిపించగా, ఇంకొంతమంది కొనడం మొదలయ్యింది. ఆవిధంగా ఆ పుస్తకపు విక్రయాలు ఊపందుకున్నాయి. ఆయన 'రసవాది'నవల 15 కోట్ల ప్రతులు విక్రయించబడ్డాయి.

పాల్లో కొయ్‌లా, తన వెదుకులాటను వదిలేసివున్నట్లయితే, ఈ అద్భుతం జరిగివుండేది కాదు. ''ఒక కల నిజమైనప్పుడే జీవితం స్వారస్యాన్ని పొందుతుంటుంది''అని పాల్లో వాక్కు.




బాస్కెట్‌బాల్ క్రీడ అంటేనే మైఖేల్ జోర్డాన్ అనే పేరు గుర్తుకొస్తుంటుంది. ఆ క్రీడ చరిత్రలో ఆయన స్థాయికి అత్యుత్తమ క్రీడాకారుడు వేరెవ్వరూ లేరు. క్రీడామైదానములో ఏ మూలన ఉన్నప్పటికీ, బాస్కెట్‌లోకి ఖచ్చితంగా బంతిని విసిరేస్తుంటాడు.

అయితే పాఠశాలలో చదువుతున్నప్పుడు ఆయనకు బాస్కెట్‌బాల్ జట్టులో చోటు లభించలేదు. 'తనకు సరిగ్గా ఆడటం తెలియదు', 'పొట్టిగా ఉన్నాడు' అంటూ రకరకాల కారణాలను చెప్పారు. ఇంటికెళ్ళగానే గది తలుపు బిగించి, ఆరోజంతా ఏడుస్తూనేవున్నాడు చిన్నారి జోర్డాన్. అయినప్పటికీ వెనక్కి తగ్గలేదు. మరుసటిరోజే ఒక శిక్షణ శిబిరంలో చేరిపోయాడు. ఒక సంవత్సరంపాటు అహర్నిశలు కృషి చేస్తూ, శిక్షణను పొందాడు. పిచ్చిపట్టినట్లుగా బాస్కెట్‌బాల్ ఆటను ఆడినందువలన అతను నాలుగు అంగుళాల పొడవు పెరిగాడు. మరుసటి సంవత్సరం, పాఠశాలలో బాస్కెట్‌బాల్ జట్టుకు క్రీడాకారుల ఎంపిక జరుగుతున్నప్పుడు, ఆ జట్టులో స్థానాన్ని పొందాడు. అనంతరం ఆ జట్టులో అత్యుత్తమ క్రీడాకారుడనే పేరును సంపాయించుకున్నాడు.

జోర్డాన్ యొక్క బాస్కెట్‌బాల్ క్రీడానైపుణ్యం వలననే కళాశాలలో చోటు దొరికింది. కళాశాల పోటీల్లో అతని యొక్క

క్రీడానైపుణ్యాన్ని చూసి, అమెరికన్ బాస్కెట్ బాల్ జట్టులో స్థానాన్ని కల్పించారు. అనంతరం అతని చేతులకు విరామమే లేదు. ఆరుసార్లు జాతీయ ఛాంపియన్‌షిప్ పతకాలు, ఐదుసార్లు అత్యుత్తమ క్రీడాకారుడు పతకాలతో, ఆయన విశ్రాంతి తీసుకునేందుకు సిద్ధమైనప్పుడు అమెరికా ప్రజానీకం కన్నీటిపర్యంతమైపోతూ వీడ్కోలును పలికారు.

మొట్టమొదటగా నిరాకరించబడినప్పుడు, తన యొక్క అన్వేషణను జోర్డాన్ నిలిపివేసివున్నట్లయితే, ఇదంతా జరిగేది కాదు. ''జయించాలనుకునేవారు, ముందుగా ఓడిపోవడాన్ని అలవరుచుకోవాలి'' అనేది జోర్డాన్ వాక్కు.

**జు**రాసిక్ పార్క్ చలనచిత్రం ద్వారా ప్రపంచవ్యాప్తంగా పేరు పొందిన హాలీవుడ్ దర్శకుడు స్టీవెన్ స్పీల్‌బర్గ్. అమెరికాలోని ప్రసిద్ధి చెందిన కేలిఫోర్నియా చలనచిత్ర కళాశాలలో చదువుకోవాలనేది ఆయన ఆశ. అయితే, 'చలనచిత్రాలకు సంబంధించిన చదువును చదివే అర్హత లేదు' అంటూ మూడుసార్లు నిరాకరించింది ఆ కళాశాల. వేరే కళాశాలలో చేరాడు. యూనివర్సల్ స్టూడియో సంస్థలో శిక్షణ పొందే అవకాశం లభించడంలో చదువునే వదిలేశాడు.

ఒక చలనచిత్రాన్ని రూపొందించడం ఎలాగనే విషయాన్ని అక్కడే నేర్చుకుని, ఒక చిన్న చలనచిత్రాన్ని నిర్మించాడు. యూనివర్సల్ స్టూడియో అధిపతికి దానిని చూపించాలనుకున్నాడు. 'వేరే విధంగా నిర్మిస్తేనే చూస్తాను' అని చెప్పాడాయన. ఆ తరువాత రెండుసార్లు పంపించినప్పటికీ ఎటువంటి స్పందన లేదు. మూడవసారి అదే చలనచిత్రాన్ని కొన్ని మార్పులతో చూపించేందుకు స్టూడియో అధిపతి దగ్గరకు వెళ్ళడం జరిగింది. 'ఇతను మాటిమాటికీ వచ్చి ఇబ్బందులు పెడుతున్నాడే?' అనుకుంటూ, విరక్తి భావనతో ఆ చలనచిత్రాన్ని చూసిన స్టూడియో అధిపతి, ఆ స్టూడియో సిబ్బంది ఆశ్చర్యములో మునిగిపోయారు. వెంటనే స్టీవెన్ స్పీల్‌బర్గ్‌తో ఏడు సంవత్సరాలకు ఒక ఒప్పందం కుదుర్చుకోబడింది. ఆవిధంగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన దర్శకుని పరిచయం జరిగింది.

''కొన్నిసార్లు ఒక కల తగ్గుస్వరముతో మీ చెవుల దగ్గరకొచ్చి మాట్లాడుతుంటుంది. దానిని శ్రద్ధగా విని, జీవితంలో పురోగమించాలంటే ప్రతిరోజూ అన్వేషణను కొనసాగించాలి'' అని ప్రపంచ ప్రసిద్ధి చెందిన చలనచిత్ర దర్శకుడు స్పీల్‌బర్గ్ వాక్కు.






**కా**లిబంతాట ద్వారా చాలా బాగా సంపాయించారని అర్జెంటీనా దేశపు క్రీడాకారుడు లయోనల్ మెస్సీ గురించి చెబుతుంటారు. ఇప్పటికీ అధికమొత్తంలో డబ్బులను అందుకునే క్రీడాకారుడు ఆయనే. ఆ స్థానాన్ని ఏమంత తేలిగ్గా అందుకోలేదు.

పాఠశాలలో చదువుతున్నప్పటినుంచే కాలిబంతాటే ఆడుతుండేవాడు. 11 యేళ్ళ ప్రాయంలో పాఠశాల కాలిబంతాట జట్టు నుంచి అతడిని తొలగించడం జరిగింది. ఇందుకు బక్కపలుచగా, పొట్టిగా ఉండటమే కారణమని చెప్పబడింది. పెరుగుదలకు సంబంధించిన హార్మోన్ లోపం వలన, తోటి విద్యార్థుల కంటే పొట్టిగా ఉండేవాడు మెస్సీ. ఆ తరువాత ప్రతిరోజూ హార్మోన్ ఇంజెక్షన్‌ను పొడిపించుకుంటుండేవాడు. నొప్పి నుంచి తప్పించుకునేందుకు ఏడురోజులు ఒక కాలుకి, ఇంకొక ఏడురోజులు ఇంకొక కాలికి ఇంజెక్షన్ పొడిపించుకోవాలి. ఆవిధంగా ఆరు సంవత్సరాలపాటు ఇంజెక్షన్స్ వేయించుకున్న పిదప, సహజమైన ఎత్తుకు ఎదిగి కాలిబంతాట జట్టులో స్థానాన్ని పొందాడు. నిరంతర ప్రయత్నం విశ్వరూప విజయం.

''ఒక విషయాన్ని మీరు అమితముగా ఇష్టపడినట్లయితే, ఎంతటి అడ్డంకులనైనా దాటుకుని, దానిని అందుకోవచ్చు'' అని మెస్సీ వాక్కు.




# అన్వేషణకు సాయపడే 8 లక్షణాలు!


**చదువు, ఉద్యోగము, పరిశ్రమ, వ్యాపారము, జీవితం అంటూ ఏ విషయానికి సంబంధించి, మీ యొక్క అన్వేషణ ఏదైనప్పటికీ, దానిని అందుకునేందుకు ఎనిమిది లక్షణాలు ప్రధానం. అవి మీకోసం :**



**1. కార్యాచరణలో మీ ప్రతిభ :** ఒక్కొక్కరూ ఏదో ఒక విషయములో ఇతరుల కంటే ప్రతిభావంతులుగా ఉంటుంటారు. ఈ విషయాన్ని కొంతమంది నమ్మరు. కారణం, తమ ప్రతిభ ఏమిటనే విషయాన్ని ఆ యా వ్యక్తులు ఇంతవరకు తెలుసుకోలేదు. ఆ ప్రత్యేక ప్రతిభను తెలుసుకుని, దానిని జీవితములో తగినవిధంగా ఖచ్చితముగా ఉపయోగించుకోవాలి. ఆ ప్రతిభకు తగిన ఉద్యోగం లేక పరిశ్రమను చేయాలి. ఏమాత్రం సంబంధంలేనిచోట ఉన్నట్లయితే, మీ ప్రతిభను ఉపయోగించుకునేందుకు కుదరదు. మీకు తగిన గౌరవమర్యాదలు లభించవు.

**2. చేయగలమనే నమ్మకం :** మీరు ఏ పనిని చేయవలసినప్పటికీ, 'ఇది నేను చేయగలను' అనే నమ్మకంతో రంగంలోకి దిగాలి. మీ అంతరాత్మ మిమ్మల్ని ముందుకు నడిపించాలి. నమ్మకంలేని కార్యనిర్వహణ అనేది, స్టీరింగ్ లేని కారు వంటిది. అది మిమ్మల్ని ఎక్కడికీ తీసుకెళ్ళదు. మీరు చేసే పనిలో 'ఇది సరైనది, ఇది తప్పు' అంటూ మీ యొక్క స్నేహబృందం యొక్క అభిప్రాయాలను స్వీకరించాలి. తమ అభిప్రాయాలను తెలియజేయడంలో స్నేహితులు ఏమాత్రము వెనుకాడరనేది నిజం. అందుకే వారి యొక్క అభిప్రాయాలను తెలుసుకోవడం మంచిది. గోడ మీద పిల్లిలాగ ఉంటుండేవారు, ఏ చోటుకు వెళ్ళడం లేదు. సరైనదో, తప్పో, ఏదో ఒకవైపు పయనం చేయాలి.





**3. ఆత్మతృప్తితో కార్యనిర్వహణ :** చదువు ముగించి, ఉద్యోగం లేక వ్యాపారంలో మునిగిపోయినప్పుడు, మన జీవితములో

ఎక్కువ సమయాన్ని అక్కడే ఖర్చు చేస్తున్నాము. వారములో ఐదు, ఆరు రోజులు సమయాన్నంతా అక్కడే ఖర్చు చేస్తున్నాము. దాని గురించే ఆలోచిస్తున్నాము. కొంతమంది అర్ధమనస్సుతోనే పనులను చేస్తుంటారు. తాము చేస్తోన్న పనిపట్ల తృప్తి చెందడం లేదు. 'ఎలా ఉన్నారు?'అని అడిగితే, 'ఏదో ఉన్నాను?'అంటూ విచిత్రమైన జవాబును చెబుతుంటారు. కారణం, ఆ పనిని వారు ముఖ్యమైనదిగా భావించడం లేదు. ఆదాయాన్ని అందించేదిగా ఉండటం వల్లనే ఆ పనిని చేస్తున్నట్లుగా భావిస్తుంటారు. అయితే ఒక్కొక్కరి గుర్తింపు, సదరు వ్యక్తులు చేస్తోన్న పనులేనన్నది నిజం. అదే వారికి పురోభివృద్ధిని అందిస్తుంటుంది. తగిన గౌరవమర్యాదలను అందిస్తుంటుంది. 'ఇది లేకపోతే నేను ఏమైయుండేవాడిని?!' అనే విషయాన్ని గురించి ఆలోచిస్తే, ఖచ్చితంగా ఆత్మతృప్తి కలుగుతుంది. తత్ఫలితముగా మీ పనులను హుషారుగా, చక్కగా, నిర్దేశించిన సమయానికి చేస్తుంటారు.

**4. నూతనత్వం, కల్పనాశక్తి :** మనుషులను ప్రత్యేకంగా చూపిస్తుండేది వారి యొక్క ఆలోచనలే. జంతువులు, పక్షులు అంటూ అన్నీ ఒకే విధంగా జీవితాన్ని కొనసాగిస్తుంటాయి. మనుషులు మాత్రమే, తమ యొక్క పూర్వీకులు చేసిన విషయాలను అలాగే చేయకుండా, వినూత్నంగా ఆలోచిస్తూ, కొత్తకొత్తగా చేస్తున్నారు. వినూత్నమైన ఈ కల్పనాశక్తే మానవజాతిని నాగరికత వైపుకు తీసుకొచ్చింది. ఒక పనిని ఇతరులు చేసినట్లుగా చేయకుండా, తన ప్రతిభతో వినూత్నంగా, విభిన్నముగా చేస్తుండేవారు, చాలా సులభంగా జీవితంలో అభివృద్ధిని సాధించగలరు. గుంపులో ఒకరుగా ఉండిపోకుండా, వారు విభిన్నముగా కనబడుతుంటారు. వారే, తమ యొక్క కల్పనాశక్తితో కొత్త కొత్త మార్గాలను కనిపెడుతుంటారు. ఆ లక్షణం వారిని విజయ శిఖరాలకు చేరవేస్తుంటుంది.



**5. సమాజంలో కలసిపోయే పయనం :** బంధుమిత్రులే మన యొక్క సంతోషానందాలకు సరైన పునాది రాళ్ళు. అందరితో తీయతీయని బంధాలను ఏర్పరచుకుని సమాజంలో కలసిపోతుండాలి. ఇతరులకు తగిన సమయంలో సాయపడుతుండేవారికే సాయాలు వెదుక్కుంటూ వస్తుంటాయి. ఏ ఒక్కరి పయనం ప్రత్యేకమైనది కాదు. పలువురి సహాయసహకారాలతో జీవితములో పురోగమిస్తున్నప్పుడు, ఆ జీవితం అర్థవంతమైనదిగా మారిపోతుంటుంది.





**6. ఆత్మగౌరవాన్ని కోల్పోకుండా వుండటం:** అద్దంలో చూస్తోన్నతన ఆకృతిని, తన గుర్తింపులను ఇష్టపడని వ్యక్తులు సంతోషానందాలతో, అర్థవంతంగా జీవించేందుకు కుదరదు. పలువురు తమ గురించి తప్పుగానే ఆలోచిస్తుంటారు. తప్పుడు నిర్ణయాలే తీసుకుంటుంటారు. తమ ఆకృతిలో తెలుస్తుండే చిన్న చిన్న లోపాలు, తమ యొక్క బలహీనతలు, తాము నేర్చుకోని విషయాలు అంటూ నిరాశావహంగా ఆలోచిస్తుంటారు. తమ యొక్క బలం ఏమిటనే విషయాన్ని ఏమాత్రం అవగతం చేసుకోవడం లేదు. దానిని గర్వంగా భావించడం లేదు. అందుకు కారణకర్తలుగా ఉన్నవారికి కృతజ్ఞతలు తెలియజేయడం లేదు. ఏ పనినైనా ఆశావహదృక్పథంతో చేస్తున్నప్పుడు, మనస్సు ఉత్సాహంతో నిండిపోతుంది. ఆ యా పనులను అమితమైన సంతోషంతో చేసేందుకు కుదురుతుంది. అదే మనతో సాధనలు చేయిస్తుంటుంది.

**7. మార్గంలో సంతోషాన్ని పొందడం :** విహార యాత్రకు వెళ్తున్నాం. ఆ ప్రదేశానికి వెళ్ళినంతమాత్రాన సంతోషం లభించడం లేదు. ఇంటి నుంచి బయలుదేరి, మనం చేస్తుండే పయనం సంతోషాన్ని అందిస్తుంటుంది. అన్ని విషయాలను ఈవిధంగా భావించాలి. కొత్తగా ఒకవిషయాన్ని నేర్చుకుంటున్నారు. అందులో నైపుణ్యతను పొందినప్పుడే సంతోషం లభిస్తుందని అనుకోవద్దు. ప్రతిరోజూ దానిని నేర్చుకుంటున్నప్పుడు సంతోషంగా ఉండాలి. అదే మన చేత సాధనలు చేయిస్తూ, విజయశిఖరాలకు చేరవేస్తుంటుంది.



**8. జీవితపు అర్థాన్ని గ్రహించడం :** ఒకరి జీవితంలో రెండు రోజులు ప్రధానమైనవి. అందులో పుట్టినరోజు ఒకటి. మనం ఎందుకోసం జన్మించామనే విషయాన్ని అవగతం చేసుకోవడం రెండవది. ఏదో ఒక దానిని చేసి, ఎలాగో జీవితాన్ని నెట్టుకొచ్చి ముగిస్తుండే వారికి ఎటువంటి గుర్తింపు లభించడం లేదు. వాళ్ళు కూడ ఏ విషయాన్ని వెదకడం లేదు. 'ఈయన ఈవిధంగా ఉంటాడు'అంటూ ఇతరులకు ఉదాహరణగా చూపించే విధంగా ఉంటుండే జీవితమే అర్థవంతమైనది. 'దీనిని సాధించేందుకే మనం జన్మించాము'అనేవిధంగా ఏదో ఒకటి చేసి విజయాన్ని సాధించండి. ఆ విషయమై నిరంతర కృషిని చేయడంలో ఏమాత్రం వెనక్కి తగ్గకూడదు. అందులో లభిస్తుండే ఆత్మతృప్తి, వేరెక్కడా లభించదు అనేది నిజం. ●





## నేర్చుకుంటున్నామా?

**మ**నకు ఏం జరుగుతోంది? అనే విషయానికి సంబంధించినది కాదు సంతోషం. ఆ సంఘటనకు మనం ఏవిధంగా స్పందిస్తున్నామనే విషయాన్ని అనుసరించే మనకు సంతోషమో, దుఃఖమో లభిస్తుంటుంది. మందులకు ఉన్నట్లుగా సంతోషానికి ముగింపు తేదీ (ఎక్స్‌పైరీ డేట్) లేదు. ఏదో ఒకటి తప్పుగా జరుగుతున్నప్పుడు, మనలను మనమో, ఇతరులను నిందారోపణ చేయడంలో అర్థం లేదు. 'దీని నుంచి నేను ఏమి నేర్చుకున్నాను? తరువాత నేను తీసుకోవలసిన అత్యుత్తమ నిర్ణయం ఏమిటి?' అంటూ మనలను మనమే ప్రశ్నించుకుంటే, మరలా సంతోషాన్ని పొందవచ్చు.

మనం తీసుకునే నిర్ణయాలే మన మార్గాన్ని తీర్మానిస్తుంటాయి. ఎదుటివారి కార్యాచరణను చూసి, ఇతరుల ఎదురుచూపులను చూసి, మన కార్యాచరణను తీర్మానించుకోరాదు. మనలను అంచనా వేసే కొలమానం ఇతరుల చేతులలో లేదు. మనకు ఎటువంటి జీవితం కావాలనే విషయాన్ని మనమే తీర్మానించుకోవాలి. ఆ నిర్ణయం అత్యుత్తమమైనదిగా ఉన్నట్లయితే, సంతోషం నిరంతరంగా లభిస్తుంటుంది.







## సంతోషాన్ని అన్వేషించాలా?

**ఒ**క్కొక్కరి పయనం సంతోషాన్ని అన్వేషించేదిగానే ఉంటోంది. పరీక్షలలో మంచి మార్కులను పొందినట్లయితే, మంచి కళాశాలలో చదువుకునే అవకాశం దొరికినట్లయితే, ఒక పెద్ద సంస్థలో ఉద్యోగం దొరికినట్లయితే, ఐశ్వర్యవంతురాలైన జీవితసహచరి లభించినట్లయితే... ఈవిధముగా సంతోషానికి సంబంధించిన విషయాలను పలువురు పట్టికను వేస్తుంటారు. ఏదో ఒక వస్తువు లేక ఎవరో ఒక వ్యక్తి తమకు సంతోషాన్ని అందించడము జరుగుతుందని సదరు వ్యక్తులు భావిస్తుంటారు.

అయితే, ఎటువంటి కారణం లేకుండా ఎప్పుడూ సంతోషంగా ఉంటుండే వ్యక్తులకు సంతోషాన్ని వెదకాల్సిన అవసరం లేదు. ఏది జరిగినప్పటికీ, దానిని సహజంగా స్వీకరించగల మానసిక స్థితి ఉన్నట్లయితే, మానసిక ఒత్తిడి ఎదురుపడదు. మంచిది జరిగితే సంతోషం లభిస్తుంటుంది. తప్పులను సరిదిద్దుకునేందుకు కుదురుతుంది.

## వాయిదా వేయవద్దు!

**క్రి**కెట్ ఆడాలని ఆశపడుతున్నారా? వయస్సును గురించి పట్టించుకోకుండా ప్రయత్నించండి. చిత్రలేఖనంపట్ల ఆసక్తి ఉన్నదా? ప్రయత్నించి చూడండి. యాత్రలను చేస్తే సంతోషం లభిస్తుందని నమ్ముతున్నారా? వెంటనే యాత్రలకు బయలు దేరండి. జీవితంలో ఒక వయస్సుకు పిదప, పదవీ విరమణ పొందిన తరువాత మాత్రమే కొన్ని కొన్ని విషయాలను చేస్తూ, సంతోషించేందుకు కుదురుతుందని పలువురు నమ్ముతున్నారు. కానీ, సంతోషాన్ని అందించేవాటిని వాయిదా వేయకూడదు.

సంతోషం అనేది ఎగురుకుంటూ వెళ్తుండే ఒక సీతాకోక చిలుక వంటిది. మీరు దానిని పట్టుకునేందుకు పరుగులు పెట్టినట్లయితే, అది తప్పుకుని ఎగురుతూనే ఉంటుంది. దానిని ప్రశాంతంగా ఆహ్వానించినట్లయితే, అది మీ భుజాలపైకి వచ్చి కూర్చుంటుంది.



## మీదే బాధ్యత!

**మీ** జీవితంలో సంతోషం వేరెవరి ద్వారానో లభించేది కాదు. అందుకు మీదే బాధ్యత. ఎన్నో రకాలైన భోజన పదార్థాలు ఉన్నప్పటికీ, మనకు నచ్చిన, రుచికరమైన భోజన పదార్థాలను మాత్రమే ఎంపిక చేసుకుని తింటుంటాము. ఆహారం లాగానే భావోద్వేగాలను సరిగా ఎంపిక చేయాలి. మన చుట్టూ ఏమి జరిగినప్పటికీ, 'సంతోషాన్ని మాత్రమే మనస్సుకు చేరవేద్దాము' అనే స్థిరచిత్తంతో ఉండాలి. అటువంటి స్థిరచిత్తాన్ని ఏర్పరుచుకోవడం మీ యొక్క బాధ్యత.

శోకాన్ని వెదికి వెదికి తలకెక్కించుకోవడమనేది ఒక విధమైన మానసిక రుగ్మత. జీవిత పర్యంతము సంతోషంగా ఉన్నవారెవ్వరూ లేరు; జీవితాంతం శోకసముద్రంలో మునిగిపోయినవారంటూ లేరు. ఎటువంటి పరిస్థితులలోనైనా సంతోషంగా ఉండేందుకు ఒకే ఒక కారణాన్ని కనిపెడితే చాలు. ఇతరుల దగ్గర ఏదైనా అడిగేందుకు మనం చాలా సిగ్గుపడుతుంటాము. మన సంతోషం కోసం ఏ ఒక్కరినీ యాచించవద్దు.

## సంతోషం యొక్క గుర్తింపు ఏమిటి?

**డ**బ్బు మాత్రమే సంతోషాన్ని అందిస్తుంటుందని కొంతమంది భావిస్తుంటారు. దానివెనుక పరుగులు పెడుతుంటారు. డబ్బును ప్రోగుచేయాలని రేయింబవళ్ళు శ్రమిస్తుంటారు. రోజూ ఎన్నెన్నో గంటలపాటు కఠోర శ్రమను చేస్తూ, శరీరాన్ని ఇబ్బందిపెడుతుంటారు. కాలక్షేపానికి తగిన సమయము లేదు, స్నేహితులతో మాటలు లేవు, కుటుంబానికి తగిన సమయాన్ని కేటాయించడం లేదు. ఈ విషయాలన్నీ సంతోషాన్ని అందిస్తాయనే విషయం సదరు వ్యక్తులకు అర్థం కావడం లేదు. బాగా డబ్బు సంపాయిస్తే, దానితో పాటే సంతోషం వస్తుందని భావిస్తుంటారు. అయితే ఆ 'డబ్బు' ఎంత అనే విషయం పట్ల వారికి స్పష్టత లేదు.

ఒక స్థాయిలో ఆరోగ్యాన్ని కోల్పోయి, స్నేహితులకు దూరమైపోయి ఒంటరితనంతో అవస్థలు పడుతున్నప్పుడే సంతోషానికి సంబంధించిన అవకాశాలను గురించి తెలుసుకుంటుంటారు. అయితే, ఆలోపు కాలం గడిచిపోతుంది.





## ఏవిధంగా లభిస్తుంది సంతోషం?

**ఒ**క్కొక్కరికి సంతోషం ఒక్కొక్కవిధముగా లభిస్తుంటుంది. ఆశావహంగా చూస్తే చాలు సంతోషం. కొంతమందికి, కుటుంబసభ్యుల వదనాలలో చిరునవ్వులను చూస్తే చాలు, సంతోషం. కొంతమందికి ఎదుటివారు తమకు నమస్కరిస్తే, సంతోషం. కొంతమందికి సౌకర్యవంతంగా జీవించడం, సంతోషం. మరికొంతమందికి విందుభోజనం, సంతోషం. కొంతమందికి 10 రూపాయల ఆదాయం అదనంగా లభిస్తే చాలు, సంతోషం. ఒక్కొక్కరికీ సంతోషం లభించే కారణాలు ఈవిధంగా మారిపోతుంటాయి. అయితే, అందరూ కోరుకునేది సంతోషాన్నే!

సంతోషం అనేది వెదికి పట్టుకోవలసిన లక్ష్యం కాదు. ఆ అన్వేషణతో కూడిన పయనం సంతోషకరమైనదే. 'సంగీతం అనేది శబ్దం మాత్రమే కాదు, శబ్దాలకు మధ్య ఉంటుండే మౌనం కూడ సంగీతమే' అని ఓ ప్రసిద్ధ సంగీత విద్వాంసుని వాక్కు. అదేవిధంగా వేదనాభరితమైన రెండు సమస్యలకు మధ్యకాలంలో సంతోషం ఉంటుంది. మనమే ఆ విషయాన్ని గ్రహించడం లేదు. ●



# ప్రశాంతతను వెదకండి!

ఒక యువకుడు విజయవంతంగా వ్యాపారాన్ని చేస్తున్నాడు. అకస్మాత్తుగా అతనికి వ్యాపారంలో ఒక సమస్య ఎదురైంది. కోపం, విరక్తిభావన అతడిని ఆక్రమించడంతో, ఉద్యోగులందరిపైన విరుచుకుపడ్డాడు. ఇంట్లో కూడ ఆ కోపాన్ని చూపించాడు. ''ఎందుకు ఇలా సంబంధంలేని విషయాలకు కోపగించుకుంటున్నారు?'' అని అడిగితే కూడ కోపంతో రెచ్చిపోసాగాడు.

అందరూ తనకు విరోధులుగా ఉన్నట్లుగా భావించసాగాడు. శత్రు సైన్యాలు కోటను చుట్టుముట్టినప్పుడు, కోట ద్వారాలను మూసివేస్తున్నట్లుగా, తన చుట్టూ మానసికంగా ఒక కంచెను ఏర్పాటు చేసుకున్నాడు. తత్ఫలితంగా వ్యాపారం నష్టాలలో మునిగిపోయింది. ఇంట్లో ప్రశాంతత మాయమైపోయింది.

చివరగా ఓ మానసిక వైద్య నిపుణుని దగ్గరకెళ్లి, తన సమస్యను వివరించి, అందుకు తగిన పరిష్కారాన్ని సూచించమని అడిగాడు. ''ముందుగా మనస్సులో నిరాశావహ భావనలు తలెత్తకుండా చూడండి. ఎప్పుడూ మనస్సును ఉత్సాహవంతంగా ఉంచుకునేందుకు ప్రయత్నించు. నీ చుట్టూవున్న ప్రతి ఒక్కరికి సంతోషాన్ని పంచేందుకు ప్రయత్నించు. ప్రతి విషయంలో ప్రశాంతతను వెదికేందుకు ప్రయత్నించు. ఎదుటివారు చెప్పే విషయాలను పూర్తిగా అర్థం చేసుకుని, నీ అభిప్రాయాన్ని తెలియజేసేందుకు ప్రయత్నించు. నీకు లభించిన వాటికి కృతజ్ఞతాభావంతో ఉండేందుకు ప్రయత్నించు. అన్నీ మారిపోతాయి'' అంటూ వివరించాడు ఆ మానసిక వైద్య నిపుణుడు.

ఆ యువకుడు, సదరు మానసిక వైద్య నిపుణుడు చెప్పిన విషయాలను పాటించడం మొదలుపెట్టిన ఒక నెలలో, వ్యాపారములో లాభాలు మొదలయ్యాయి. కుటుంబం మరలా సంతోషభరితంగా మారిపోయింది. నిరాశావహ భావనలను వదిలేస్తే, ప్రశాంతత. ఆవిధముగా ప్రశాంతతను వెదికేందుకు ఏ యే మార్గాలున్నాయి?

- మీ గురించి మీరు తెలుసుకోండి. మీరు వేటిని గౌరవిస్తున్నారు? మీ యొక్క లక్ష్యాలు ఏమిటి? ఏ యే విషయాలు మీకు సంతోషాన్ని అందిస్తాయనే విషయాలను గురించి తెలుసుకోవడం ముఖ్యం. ఆ విషయాలే మీకు తగిన ప్రశాంతతను, మానసిక తృప్తిని అందిస్తుంటాయి.
- ఏదో ఒక సమస్య మనస్సును ఆక్రమిస్తున్నప్పుడు, ధ్యానం, యోగ, ప్రశాంతంగా నడక వ్యాయామాన్ని చేయడం, హాస్యభరిత సన్నివేశాలను చూడటం, ఉత్సాహాన్ని పంచుతుండే స్నేహితులతో మాట్లాడటం అంటూ మీ మనస్సును దిశ త్రిప్పండి.
- సమస్యలను తలుచుకుంటూ నిద్రకు ఉపక్రమించవద్దు. వాటికి తగిన పరిష్కారాలను గురించి ఆలోచిస్తూ నిద్రించేందుకు ఉపక్రమించండి. మంచి నిద్రతోపాటు ప్రశాంతత లభిస్తుంటుంది.
- క్లిష్టమైన పరిస్థితులలో కూడ ఎటువంటి సంకోచం లేకుండా నిజాలను మాత్రమే మాట్లాడుతుండటం కొన్ని కొన్ని సమయాలలో తాత్కాలికమైన సమస్యలను ఏర్పరుచవచ్చు. అయితే, ఆ ప్రవర్తన మీకు నిరంతరమైన మంచినే చేస్తుంటుంది. 'ఇతను ఎప్పుడూ నిజాయితీగానే ఉంటుంటాడు' అనే గుర్తింపును అందిస్తుంటుంది.
- మిమ్మల్ని అభిమానించే వ్యక్తులతో మీ కష్టనష్టాలను చెప్పుకుని స్వాంతన పొందేందుకు ప్రయత్నించండి. అందరి ముందు సంతోషానందాలనే వ్యక్తీకరించండి. కోపాన్ని ఇతరులపై వ్యక్తీకరించకుండా, మీరు ఒంటరిగా ఉన్నప్పుడు వ్యక్తీకరించుకోండి. ఏ ఒక్క భావోద్వేగాన్ని మనస్సులో పెట్టుకుని, వాటిని కుప్పలు కుప్పలుగా ప్రోగుచేయవద్దు.
- ఎంతటి దారుణమైన సమస్య అయినప్పటికీ, దాని నుంచి కాస్తంత ప్రక్కకు తొలగి, ఆలోచించి చూడండి. ఆ సమస్య నుంచి బయటపడేందుకు తగిన మార్గం కనబడుతుంది. ●


RAMRAJ
LITTLE STARS
KIDS DHOTIS • SHIRTS
SCAN QR CODE FOR STORE LOCATION
Shop Online @ www.ramrajcotton.in





Shop Online @ www.ramrajcotton.in


Kokhila®
WOMEN'S INNERWEARS
BY
RAMRAJ©


RAMRAJ ©
COTTON
WHITE SHIRTS
SCAN QR CODE FOR
STORE LOCATION
Available @ Ramraj Showrooms & All leading textile shops | Shop online @ www.ramrajcotton.in

# ట్విట్టర్ అన్వేషణ




**@Kuttyma_Twitz**

అవసరం తీరేంతవరకు అన్వేషణ ఆగిపోవడం లేదు. నమ్మకం ఉండేంతవరకు జీవితం విసుగ్గా అనిపించడం లేదు...

**@solai_raaja**

ఏమీ ఎదురుచూడని అన్వేషణ అత్యంత తీయనైనదిగా ఉంటూ ఉంటుంది. మానసిక తృప్తితో ముగుస్తుంటుంది!

**@fazzz_7**

ఏమీ లేనప్పుడు వెదుకులాట అధికం. ఏదైనా ఉన్నప్పుడు అలక్ష్యం అధికం.

**@CanadaShirdi**

ఏ ఒక్కపనినైనా ఆసక్తి తగ్గిపోకుండా నమ్మకంతో ప్రారంభించండి. విజయం దానంతటకు అదే మిమ్మల్ని వెదుక్కుంటూ వస్తుంది.

**@prabhurc44**

కొన్ని జ్ఞాపకాలు నిధినిక్షేపం వంటివి. అందువల్లనే అనుకుంటా మన అన్వేషణ కొనసాగుతూనే ఉంటుంది.

**@Qalbi_zm**

మనం ఎవరికోసం అధికంగా వెదుకుతుంటామో, వారి యొక్క వెదుకులాటలో మనం ఉండము.

**@iamponthilaka**

ఒక్కొక్క వయస్సులో ఒక్కోవిధమైన అన్వేషణ...అయితే అన్ని వయస్సుల్లో ప్రేమాభిమానాల అన్వేషణ కొనసాగుతూనే వుంటుంది.

**@visva89529794**

ప్రేమాభిమానాలతోనున్న వ్యక్తులు తప్పిపోవడం లేదు. ఎక్కడో దూరంగా ఉన్నారు. మీ వెదుకులాట వారి కోసమేననే విషయాన్ని రూఢీ పరుచుకోండి.

**@Sairam2392**

జీవితంలో అన్వేషణ నిరంతరంగా ఉండాలి. అన్వేషణ కొనసాగుతున్నప్పుడే వినూత్నమైన అనుభవాలు లభిస్తుంటాయి. జీవితపు తీయదనం మనకు లభిస్తుంటుంది.

**@Its_kavi2122**

అన్వేషణ పయనంలో, వెదికినది కాకుండా, ఏది దొరికినప్పటికీ, అదొక లాభమే. దేనినైనా కోల్పోతే, అదొక ఖర్చు. వెదుకుతున్నది దొరికేంతవరకు పయనాన్ని కొనసాగించండి. అదే విజయానికి మార్గం!

**@Icydoll529**

మన జీవితం అన్వేషణలోనే ఉంది. వెదకినది దొరికినట్లయితే, కొత్త అన్వేషణ మొదలవుతుంటుంది. వరుసగా ఈవిధమైన అన్వేషణ కొనసాగుతుంటుంది. అన్వేషణ ముగిసినప్పుడు, జీవితమూ ముగుస్తుంటుంది.

**@mujib989898**

నీకోసం తగినది వెదుకు...అది కూడ నీకోసమే వేచియున్నది.

**@Ungal_Isaiarasi**

నిరాకరణను ఎదుర్కొంటున్నప్పుడు, స్థిరంగా నిలబడే మార్గాన్ని వెదకండి. జీవితంలో ఏమరుపాటు ఉండదు.

**@Rameshpearlcity**

నువ్వు రాజుగా మారాలని కోరుకున్నట్లయితే, రాణి కోసం వెదుకవద్దు...రాజ్యాన్ని వెదుకు!

**@rajappu**

దారి ఉన్నదనే విషయం నిజం...అన్వేషణ మన ప్రతిభ!

**@nskarthim**

ఎదుటివారి స్థితిని తెలుసుకునేందుకు ప్రశాంతత లేకుండా తిరుగాడటం కంటే, తన స్థితిని అవగతం చేసుకుని, దానిని మెరుగుపరుచుకోవడం ఎలాగ అని ఆలోచించి, అందుకు తగిన మార్గాలను వెదకడమే అత్యుత్తమ మార్గం!

**@mujiib989898**

కోల్పోయినవాటిని గురించి, విధిపై నిందారోపణ చేస్తూ మన శ్శాంతిని వెదుక్కోవడం ఒక లక్షణం. ఏవిధంగా కోల్పోయామనే విషయాన్ని పరిశీలించి, కోల్పోయినదానిని విజయవంతముగా తిరిగి పొందడమనేది ఒక లక్షణం. ఆత్మవిశ్వాసంతో కూడినదే జీవితం.

**@its_Surace**

కోల్పోయిన వస్తువును వెదికి పట్టుకోవచ్చు...అయితే కోల్పోయిన దానిని వెదికి పట్టుకోవడమనేది సులభమైన విషయం కాదు.

**@SagaMageshwar**

ఒకరిలో నిజాయితీ, కఠోరశ్రమ ఉంటే, ఖచ్చితంగా ఉన్నతి, జీవితంలో పురోభివృద్ధి అతడిని వెదుక్కుంటూ వస్తాయి.

**@SairSairam**

విజయం మనలను వెదుక్కుంటూ రాదు...మనం వెదకాలి.

**@imemyselfsuresh**

దానంతటకు అదే దొరుకుతుండే వస్తువును మెదడు, యథేచ్ఛగా వస్తుండే ప్రేమాభిమానాలను ఎప్పటికీ మనస్సు గౌరవించదు.

**@enkavithai7**

అన్నిచోట్ల సంతోషం ఉంటుంది...దానిని మనమే వెదకాలి. ●





# జీవితపు అర్థాన్ని వెదకండి!

మీరు ఆశించినవిధంగా మీ జీవితం ఉన్నదా? మీ మనస్సుకు సంతోషానందాలు లభిస్తున్నాయా? మనస్సుకు తృప్తిని కలిగించే పనులను మీరు చేస్తున్నారా? ఈ ప్రశ్నలకు సరైన సమాధానాలు లభించినప్పుడే మీ జీవితాన్ని అర్థం చేసుకోగలరు. మానసికతృప్తితో, సంతోషంగా జీవించేందుకు, జీవితం యొక్క అర్థాన్ని వెదకడం తప్పనిసరి. అందుకోసం మీరు చేయాల్సినవి :

- మీకు సంతోషాన్ని అందించే పనులు ఏమిటి? మీరు అమితముగా ఇష్టపడుతుండేవి ఏమిటి? ఏ విషయం పట్ల మీకు అత్యంత ఆసక్తి అనే విషయమై పట్టికను వేయండి. ఇవి మీ యొక్క పనికి సంబంధించినవిగా ఉండొచ్చు. వ్యక్తిగత జీవితానికి సంబంధించినదిగా ఉండొచ్చు. కాలాన్ని గురించి పట్టించుకోకుండా ఏ యే పనులను ఇష్టపడి చేస్తుంటారు? ఏ పనిని చేస్తే మీకు సంతోషం లభిస్తోంది అనే విషయాలతో ఆ పట్టిక ఉండాలి.
- మిమ్మల్ని మీరే కొన్ని ప్రశ్నలను ప్రశ్నించుకోండి. మీరు ఇప్పుడు ఏం చేస్తున్నారు? ఇకమీదట ఏం చేయాలనే విషయాన్ని అది అవగతం చేస్తుంది. మీలోని ఏ లక్షణాన్ని చూసి, మీరు గర్వపడుతున్నారు? ఎదుటివారిలో ఏ యే లక్షణాలను చూసి, మీరు అబ్బురపడుతున్నారు? ఏ పనిని చేస్తున్నప్పుడు మీరు అమితానందాన్ని పొందుతున్నారు? ఒక్కొక్కరోజు ఏ స్థాయిలో సంతోషముగా ఉండగలుగుతున్నారు? మీ ఆయుష్షు ఇంకొక నెలమాత్రమే అయితే, ఆ ఒక్క నెలను మీరు ఏవిధంగా గడుపుతారు? ఈ ప్రపంచంలో దేనినైనా మార్చగల శక్తి మీకు లభిస్తే, ఏ విషయాన్ని మార్చేస్తారు? జీవితములో తప్పకుండా మీరు చేయాలనుకుంటున్న విషయం ఏమిటి? ఏ విధమైన మార్పును చేస్తే మీ జీవితం సంతోషంగా మారిపోతుంది? ఈ ప్రశ్నలకు తగిన జవాబులను వెదకాలి.
- మీరు ఏ పనులను అధికంగా ఇష్టపడుతుంటారు, ఎవరెవరిని మనఃస్ఫూర్తిగా అభిమానిస్తున్నారనే విషయమై మనస్సులో ఒక పట్టికను వేయండి. ఆ పనులకోసం, ఆ మనుషులకోసం ఎంత సమయాన్ని కేటాయిస్తున్నారనే విషయాన్ని గురించి ఆలోచించండి. ఆ సమయమే మీకు సంతోషాన్ని అందిస్తుంటుంది. ఆ సమయాన్ని అధికం చేసేందుకు ప్రయత్నించండి.
- ఒక చిన్నారిలాగ ఎటువంటి నిబంధనలు లేకుండా సంతోషముగా ఉండటమనేది ఒక వరం. అటువంటి సంతోషం చివరగా మీకు ఏ విషయమై లభించింది, ఎవరితో స్నేహపూర్వకంగా మాట్లాడుతున్నప్పుడు లభించిందనే విషయాన్ని గురించి ఆలోచించండి. ఆ విధంగా మీకు సంతోషాన్ని అందించే పనులను తరచుగా చేయండి.
- మీకు 90 యేళ్లు నిండినట్లుగా ఊహించుకోండి. అప్పుడు మీ జీవితాన్ని తిరిగి చూసుకుంటే, ఏ యే విషయాలపట్ల మానసిక

తృప్తిని పొందగలుగుతున్నారు? కుటుంబంలో అందరికీ మంచి జీవితాలను ఏర్పాటు చేయడం, సొంతిల్లు కట్టుకోవడం, పదవీ విరమణ తరువాత ఆదాయం కోసం ఒక మార్గాన్ని ఏర్పాటుచేసుకోవడం, ఇవన్నీ మానసిక తృప్తిని అందిస్తున్నాయా? అటువంటి విషయాల కోసం ఇప్పుడే పథక రచన చేయండి.

- జీవితములో మీకు రోల్‌మోడల్‌గా ఉంటున్నవారెవ్వరు? వారి యొక్క ఏ లక్షణము మిమ్మల్ని బాగా ఆకర్షితులను చేసింది? వారి నుంచి ఏమి నేర్చుకోవాలనుకుంటున్నారు? మనస్సులో ఓ పట్టికను వేసుకుని ఆ యా విషయాలను చేసేందుకు ప్రయత్నించండి.మానసిక తృప్తితో జీవిస్తూ, మీరు కొంతమందికి రోల్‌మోడల్‌గా ఉంటుంటారు. ఆవిధమైన జీవితం తృప్తికరంగా ఉంటుంది.

- పలువురు తమ చుట్టూ ఒక వలయాన్ని ఏర్పరుచుకుంటున్నారు. ఆ వలయాన్ని రక్షణ కవచములాగ భావిస్తుంటారు. దానిని దాటుకుని బయటకు వెళ్ళేందుకో, నూతన వ్యక్తులతో పరిచయాలను పెంచుకునేందుకో వారు ఇష్టపడటం లేదు. ఆ వలయాన్ని దాటుకుని, బయటకు వెళ్ళినప్పుడే ఇంకొక ప్రపంచాన్ని మీరు చూసేందుకు కుదురుతుంది. మీ యొక్క ప్రతిభాపాటవాలను ఆ లోకంలో అంచనా వేయవచ్చు. నూతన వ్యక్తులతో పరిచయాలను పెంచుకున్నప్పుడు, వారి నుంచి ఎన్నెన్నో కొత్త కొత్త విషయాలను నేర్చుకునేందుకు కుదురుతుంది.



- మీ బలం ఏమిటి, బలహీనత ఏమిటి అనే విషయంలో మీకు సందిగ్ధత ఉండొచ్చు. ఈ విషయం గురించి ఆప్తమిత్రులను అడగండి. మీకు సంతోషాన్ని అందించే పనులను చేసేందుకు, మీ యొక్క బలాన్ని ఉపయోగించుకోండి.

- 'ఈ ఒక్క విషయం జరిగినట్లయితే, నాకు సంతోషం లభిస్తుంది', 'నా భవిష్యత్తు ఇందులోనే ఉంది' అంటూ ఏదో ఒక విషయానికి అలవికానంత ప్రాధాన్యతను ఇవ్వొద్దు. 'ఇది దొరక్కపోతే, అది' అంటూ అవకాశాలను విభజించుకోండి. నేడు పెద్ద పెద్ద సంస్థలన్నీ ఒకే సమయంలో పలువిధాలైన వ్యాపారాలను చేస్తున్నాయి. ఒక చోట నష్టం ఎదురైతే, ఇంకొకచోట దానిని చక్కబెడుతుంటారు.

- మీ సంతోషము కోసం, ఎవరికోసమో ఎదురుచూస్తూ ఉండిపోవద్దు. బంధుమిత్రులు, సహోద్యోగులు అంటూ అందరితో కలసిపోతుండండి. వాళ్ళను మీరు సంతోషపరిచినట్లయితే, వాళ్ళు కూడ తమ వంతు పాత్రను పోషిస్తుంటారు.

- మీ జీవితంలో ముఖ్యమైన లక్ష్యం ఏమిటి? మంచి పని, సౌకర్యవంతమైన జీవితం, లాభాన్ని అందించే వ్యాపారం, విభిన్నమైన పరిశ్రమ...ఏదైనప్పటికీ, ఆ విషయమై పథక రచన చేసి, జీవితంలో ముందుకు సాగండి. కాలం మారుతున్నప్పుడు, మీ లక్ష్యం కూడ మారిపోవచ్చు. అప్పుడు దానికి తగినవిధంగా మారిపోండి. 'మనం సరైన మార్గంలోనే వెళ్తున్నామా?' అనే విషయాన్ని తరచుగా పరిశీలించండి. చదువు, ఉద్యోగం, వ్యాపారం, జీవితం అంటూ అన్నింటా మీ కార్యాచరణ, లక్ష్యం దిశగా కొనసాగాలి.

- మీ దృష్టిని వేరేవైపుకు మళ్ళించే ఏ ఒక్క విషయానికీ చోటు ఇవ్వొద్దు. కొన్ని సమయాలలో కాలక్షేపాలు, వినోద కార్యక్రమాలు అవసరం అనిపించవచ్చు. అయితే, 'ఈవిధంగా ఉండటమే సంతోషం' అనుకుంటూ కాలక్షేప కార్యక్రమాలలో మునిగిపోవద్దు. తాత్కాలికమైన సంతోషానికీ, నిరంతరమైన సంతోషానికీ మధ్య తేడా ఉంది. జీవితంలో మానసిక తృప్తిని పొందటమే నిరంతరమైన సంతోషాన్ని అందిస్తుంటుంది.

- ఒక లక్ష్యాన్ని పెట్టుకుని జీవిస్తున్నప్పుడు, మీ కళ్ళముందు పలు అవకాశాలు కనిపిస్తుంటాయి. నిర్ణయాలను తీసుకోవడము సులభతరమవుతుంటుంది. 'ఈ అవకాశం నా జీవితాన్ని అర్థవంతముగా మార్చేస్తుందా? దీనిని చేయడం ద్వారా నేను పురోభివృద్ధిని సాధించగలనా?' అంటూ ఒక్కొక్క పనిని చక్కగా పరిశీలించి చేయడము జరుగుతుంటుంది. 'దేనిని మనం చేయరాదు' అనే విషయం పట్ల స్పష్టతతో ఆ యా పనులను వెనక్కి నెట్టి, చేయవలసిన పనులను చక్కగా ముగిస్తుంటారు.

- 'నిన్ను నువ్వు తెలుసుకో' అనే సోక్రటీస్ వాక్యాన్ని మనం గుర్తుకు తెచ్చుకోవాలి. అదే సమయంలో ఆత్మగౌరవాన్ని ఎట్టి పరిస్థితులలో కోల్పోకూడదు. ఎందుకంటే, నిత్యం ఆత్మన్యూనతా భావముతో కృంగిపోతుండేవారు, తమను తాము అర్థం చేసుకోలేరనే విషయం నిజం, అదేసమయంలో వారు ఎదుటివారిని కూడ అర్థం చేసుకోలేకపోతుంటారు. ఇందుకు తగిన అన్వేషణను చేయాలి.

- జీవితం ఆశ్చర్యాలు, అద్భుతాల సంగమం. అనుకున్న లక్ష్యాలను చేరుకున్నప్పుడు, జీవితం మరింత అద్భుతంగా అనిపిస్తుంటుంది. కాబట్టి మీ యొక్క లక్ష్యాలను నిర్ణయించుకుని, ఆ దిశగా అన్వేషణతో మీయొక్క పయనాన్ని కొనసాగించండి. ●

# తగినవిధముగా ఉద్యోగాన్ని వెదకండి!



ఒక పెద్ద సంస్థలో మంచి ఉద్యోగం దొరకాలనేది పలువురి కల. ఆ కలను నిజం చేసుకోవడం ఎలాగ? అనే విషయం పలువురికి తెలియడం లేదు. ఉద్యోగాలను వెదుకుతోన్న వారి మధ్య పోటీ బాగా పెరుగుతోంది. అదే సమయంలో బహుళజాతి సంస్థలు, ప్రతిభావంతుల కోసం వలలను వేసి వెదుకుతున్నాయి. చెప్పాలంటే, చదువు ముగించినవారు ఉద్యోగం కోసం వెదుకుతున్నట్లుగానే, ఉద్యోగాలకు తగినవారిని బహుళజాతి సంస్థలు వెదుకుతున్నాయి. ఈ వెదుకులాటలో తగిన అర్హతలతో ఉద్యోగానికి ఎంపిక కావడమనేది ప్రతి ఒక్కరి కలగా ఉంటోంది.

తమ ఉత్పత్తుల నాణ్యతను గురించి పలు సంస్థలు బ్రహ్మాండమైన వ్యాపార ప్రకటనలతో జనాలను ఆకర్షించి, అమోఘమైన విక్రయాలను జరుపుతున్నాయి. అదేవిధంగా ఉద్యోగానికి సంబంధించిన మార్కెట్లో తమ ప్రతిభను వెల్లడించి, ఒకరు తనను తాను మంచి జీతానికి అమ్ముకోవాలి. 'ఉద్యోగవేట'అనే పదానికి తేలికైన అర్థవివరణ ఇదే. అందుకు కొన్ని పద్ధతులను పాటించాలి.

- 'ఏ పని అయినప్పటికీ ఫర్వాలేదు సార్. చక్కగా చేస్తాను' అని చెబుతుండేవారిని పలు సంస్థలు అంగీకరించడం లేదు. 'నేను ఈ విషయంలో నిపుణతగలవాడిని సార్. ఈ విషయములో నాకు మంచి ప్రతిభ ఉంది. ఈ పనిని నేను చేసేవిధంగా ఇంకెవ్వరూ చేయలేరు'అంటూ ఆత్మవిశ్వాసంతో ఓ ప్రత్యేకమైన ఉద్యోగాన్ని అభ్యర్థించేవారికి సదరు ఉద్యోగం లభిస్తుంది. కాబట్టి, మనం ఏ ఉద్యోగాన్ని చేయాలనే విషయంలో స్పష్టత ఉండాలి. ఒకరి యొక్క చదువు, అతని ప్రతిభ, అతని బలం, ఆ ప్రత్యేకించిన విషయంలో మిగతావారి కంటే అధికమైన జ్ఞానసంపద...మొదలైన విషయాలతో ఉద్యోగాన్ని వెదకాలి. విజయం తప్పకుండా సుసాధ్యమవుతుంటుంది.
- ఒక పనిలో మీరు ఏమి ఎదురుచూస్తున్నారనే విషయంలో స్పష్టత ఉండాలి. ఎటువంటి సంస్థలో ఉద్యోగం, ఆ ఉద్యోగములో ఎంత జీతాన్ని ఎదురుచూస్తున్నారు? జీతం పెరుగుదల మరియు పదోన్నతి అనేవి తరచుగా జరుగుతుంటాయా? ఏచోట పని చేయాల్సివుంటుంది? ఆ పని మానసిక తృప్తిని అందిస్తుందా? అనే విషయాలను పరిశీలించండి. ఏ.సి. గదిలో కూర్చుని పనులను చేయాలని ఆశించేవారికి, యంత్రాల శబ్దాలతో కూడిన కంపెనీ ప్రశాంతతను అందివ్వదు. ఇంటి భోజనం రుచికి బానిసైన వ్యక్తి, వేరే రాష్ట్రంలో ఇష్టంకాని భోజనాన్ని తింటూ పని చేసేందుకు కుదరదు.
- ఏ సంస్థలో పని చేయాలనేది మీ యొక్క కల? ఆ సంస్థను గురించి పూర్తి వివరాలను తెలుసుకోండి. ఎటువంటి వ్యక్తులకు అక్కడ అవకాశాలు దొరుకుతున్నాయి? ఎటువంటి ప్రతిభను ఆ సంస్థ ఎదురుచూస్తోంది? ఎటువంటి పద్ధతులను వారు కోరుకుంటున్నారు? అన్ని విషయాలను తెలుసుకుని, ఆవిధంగా మారేందుకు ప్రయత్నించండి.
- చదువు ముగించుకుని, ఎటువంటి అనుభవం లేకుండా కళాశాల నుంచి బయటకు వస్తుండే యువతను, కొన్ని సంస్థలు నేరుగా ఉద్యోగ అవకాశాలను అందివ్వడం లేదు. అదేసమయంలో, వేరే సంస్థలలో పనులను చేస్తుండేవారికి ఉద్యోగాలను ఇస్తుంటారు. అటువంటి చిన్న సంస్థలలో ఉద్యోగంలో చేరిన పిదప, తగిన అనుభవాన్ని పొందిన తదనంతరం పెద్ద పెద్ద సంస్థలలో ఉద్యోగం కోసం ప్రయత్నించవచ్చు.
- ఎక్కువమంది తమ రెస్యూమ్‌లో ఏవేవో విషయాలను వ్రాస్తుంటారు. అయితే రెస్యూమ్ అనేది సాధారణంగా ఉండాలి. మీరు ఏ ఉద్యోగముకోసం ప్రయత్నిస్తున్నారో, అందుకు తగిన అర్హతలు, ప్రతిభ మీలో ఉన్నాయనే విషయాన్ని సదరు రెస్యూమ్ వివరిస్తే





చాలు. ఒక సంస్థలో మీ రెస్యూమ్‌ను పరిశీలించేందుకు కొన్ని నిముషాలను మాత్రమే కేటాయిస్తుంటారు. సదరు కొన్ని నిముషాలలోపు వారిని మీ రెస్యూమ్ ఆకట్టుకునేవిధంగా ఉండాలి.

- 'నాకు ఇన్నేళ్ళ అనుభవం ఉంది'అంటూ రెస్యూమ్‌లో వ్రాస్తూ ఉండే ఒకతను, తను అంతకుముందు వహించిన బాధ్యతలను మాత్రమే వివరించకూడదు. 'ఇంతమందికి సూపర్‌వైజర్‌గా ఉన్నాను', 'ఇన్ని రంగాలలో విధులను నిర్వహించాను'అంటూ సాధారణంగా ఉండకుండా, 'ఈ పనిలో ఇలాంటి సాధనలు చేశాను'అంటూ కొన్ని విషయాలను వ్రాయండి. సాధకులనే, సంస్థలు ఆహ్వానిస్తుంటాయి.

- ఒకరిని ఉద్యోగంలో నియమించేందుకు ముందు, అతని యొక్క గుణగణాలను సంస్థలు పర్యవేక్షిస్తుంటాయి. ముఖపుస్తకం, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలలో అతను ఏమేమి షేర్ చేస్తున్నాడనే విషయాన్ని పరిశీలిస్తుంటారు. ఇతరులను ఇబ్బందులు పెట్టే సమాచారం, ద్వేషాన్ని రేకెత్తించే మెసేజ్‌లు వంటి విషయాలను షేర్ చేస్తుండేవారిని ఏ సంస్థ కూడ ఇష్టపడదు. 'మన సంస్థలో చేరిన తదనంతరమూ అతను ఇలాగే ప్రవర్తిస్తాడా?'అని వెనక్కి తగ్గడం జరుగుతుంటుంది. అదేవిధంగా ఇ-మెయిల్ ఐ.డి. విషయంలో కూడ జాగ్రత్తలను పాటించాలి. 'డాన్', 'ఛీయాన్'వంటి పదాలతో ఇ-మెయిల్ ఐ.డి కలిగిన వ్యక్తులను ప్రారంభదశలోనే నిరాకరిస్తారు.

- లింక్‌డ్ ఇన్ వంటి సామాజిక మాధ్యమాలు, ఉద్యోగాల కోసం వెదుకుతుండేవారికి బాగా సాయపడుతుంటాయి. వీటిలో ఒక్కొక్కరూ వ్రాస్తుండే మెసేజ్‌లను చూసి, పలు సంస్థలు ఉద్యోగులను వెదుకుతుంటాయి. పెద్ద పెద్ద సంస్థలలో ఉద్యోగులను వెదికే బాధ్యతల్ని స్వీకరించినవారిని ఈ మాధ్యమాలతో సంప్రదించవచ్చు.

- 'మీకు తెలిసినవారిలో ఎవరైనా ప్రతిభావంతులు ఉంటే చెప్పండి'అంటూ ఎక్కువమంది దగ్గర రెఫరెన్స్‌లు అడగడం జరుగుతుంటుంది. 'మాకు తెలిసిన ఒక కుర్రాడు ఉన్నాడు'అంటూ కొంతమంది చెబుతుంటారు. కాబట్టి, ఏ సంస్థలో ఉద్యోగంలో చేరినప్పటికీ, మంచి వ్యక్తులతో స్నేహబంధాలను పెంచుకోండి. మీరు చక్కగా విధులను నిర్వహిస్తుంటారనే విషయాన్ని వారి ముందు నిరూపించండి. తదనంతరం వారే మీకు తగిన ద్వారాలను తెరుస్తుంటారు.

- మీరు ఏ పనిని చేస్తున్నారో, ఏ పనిలో ఆ తరువాతి స్థానానికి చేరుకోవాలని ఆశపడుతున్నారో, అందుకు సంబంధించిన ప్రతిభాపాటవాలను మెరుగుపరుచుకోవాలి.

- ఉద్యోగం కోసం వెదుకుతున్నప్పుడు, ఏమాత్రం అలసట చెందరాదు. కొంతమందికి ఒకరోజులో ఉద్యోగం లభించవచ్చు. మరికొంతమందికి నెలల తరబడి ఉద్యోగం లభించకపోవచ్చు. ఏమాత్రం విరక్తి చెందకుండా ఉత్సాహంతో ప్రయత్నాలను కొనసాగించాలి. ముఖాముఖి సందర్భంలో మిమ్మల్ని ప్రశ్నిస్తోన్న అధికారికి విసుగు కలిగించకుండా అణకువతో, స్నేహపూర్వకంగా జవాబులను చెప్పండి. 'మీ గురించి చెప్పండి', 'ఏ పనిని ఎందుకు ఇష్టపడుతున్నారు'అనే ప్రశ్నలకు కూడ స్నేహపూర్వకమైన జవాబులను చెప్పవచ్చు. ముఖాముఖి ముగియగానే మరచిపోకుండా కృతజ్ఞతలను తెలియజేయండి. ఋజువర్తనతో ముఖాముఖి సందర్భంగా జవాబు చెప్పినట్లయితే, విజయం తథ్యం.

- ఈ పోటీ ప్రపంచంలో అర్హతకు తగిన ఉద్యోగాన్ని పొందడమనేది చాలా కష్టమైన విషయంగా ఉంటోంది. వ్రాత పరీక్షలలో నెగ్గినప్పటికీ, ముఖాముఖిలో ఓడిపోతుంటారు. ఈ విషయంలో తగిన జాగ్రత్తలను పాటించాలి. పాత సంస్థను గురించి నెగెటివ్‌గా చెప్పరాదు. పాత సంస్థ నుంచి బయటకు రావడానికి గల కారణాలను పాజిటివ్‌గా చెప్పాలి. ఆ ఉద్యోగం పట్ల మీకు ఉన్న నైపుణ్యాన్ని, ఆసక్తిని తెలియజేయాలి.









# మీలో ఉంటుండే చిన్నారిని అన్వేషించండి!

తల్లి గర్భం నుంచి ఒక పసిబిడ్డ ఈ ప్రపంచంలో మొట్టమొదటగా ప్రవేశిస్తున్నప్పుడు ఏడుపునే మొట్టమొదటగా వ్యక్తీకరించడం జరుగుతుంటుంది. అమ్మ ప్రేగుబంధం తెగిపోయిన భయం. కొత్త ప్రదేశానికి వచ్చేశామనే బెదురు. ఒకవేళ పసిబిడ్డ ఆవిధంగా ఏడ్వక పోయినట్లయితే, ఆ పసిబిడ్డ వీపుపై వైద్యురాలు తడుతూ ఏడిపించడం జరుగుతుంటుంది.

ఈవిధంగా జీవితపర్యంతం ఒక్కొక్కస్థాయిలో ఏదో ఒక విషయం మనలను తట్టి తట్టి పెరిగేవిధంగా చేస్తుంటుంది. కాస్తంత పెరిగి, ప్రపంచం గురించి తెలియడం మొదలవడముతో, పలువురు తమ లోనున్న పసితనపు లక్షణాలను కోల్పోతుంటారు.

అయితే, ఆ పసితనాన్ని బొక్కెసంలాగ భద్రపరుచుకుంటుండే మనుషులలో పలువురు, ఆ తదనంతర కాలంలో గొప్ప సాధకులుగా పైకెదుగుతున్నారు.

లియోనార్డో డా విన్సీ చిన్న వయస్సులోనే చిత్రకళ పట్ల ఆసక్తిని పెంచుకుని అద్భుతంగా చిత్రీకరించడం మొదలుపెట్టాడు. రెక్కలున్న యంత్రాలను ఆయన, తన కల్పనాశక్తితో చిత్రీకరించాడు. తదనంతర కాలంలో విమానాలను కనిపెట్టేందుకు ఆ కల్పనాశక్తే, పరిశోధకులకు చాలా చక్కగా ఉపయోగపడింది.

చార్లెస్ డార్విన్ బాల్యప్రాయంలోనే దట్టంగానున్న చెట్లను, అడవులను వెదుక్కుంటూ వెళ్ళేవాడు. గులకరాళ్ళతో ఆడుకుంటున్నప్పుడు, తన చుట్టూవున్న చెట్లను, జీవులను పరిశీలిస్తుండేవాడు. ఆ తదనంతరకాలంలో జీవపరిణామ సిద్ధాంతాన్ని ఆయన ప్రతిపాదించేందుకు, ఆయన పరిశీలనే ప్రధాన కారణంగా ఉంది.

చిన్న వయస్సులో దేవాలయంలో సంగీతాన్ని వింటూ, అదే తన జీవితం అని అవగతం చేసుకున్న మోజార్ట్, తదనంతరకాలములో గొప్ప సంగీత మేధావిగా పేరుగాంచాడు. అదేవిధంగా, గ్రామ్‌ఫోన్ రికార్డులను ఆసక్తితో సేకరించడం మొదలుపెట్టిన మైక్ జాక్కర్, వాటి ద్వారా సంగీతాన్ని విని, విని, తన సంగీత పరిజ్ఞానాన్ని గ్రహించడం జరిగింది. ఆ తదనంతరం ప్రపంచ ప్రసిద్ధి చెందిన గాయకునిగా పేరు ప్రఖ్యాతులను పొందాడు.

పసిప్రాయంలో గులకరాళ్ళతో ఆడుతుండేది మేరీక్యూరీ. కొన్ని రాళ్ళు సూర్యకాంతిని ఎందుకు లోపలకు గ్రహిస్తున్నాయి? కొన్ని

రాళ్ళు సూర్యకాంతిని ఎందుకు ప్రతిఫలిస్తున్నాయి? అనే ప్రశ్న ఆమె మనస్సులో తలెత్తగా, ఆ ఆలోచనే తదనంతర కాలంలో ఆమెను నోబెల్ బహుమతిని అందుకునే శాస్త్రవేత్తగా రూపొందించింది. రక రకాల అక్షరాల ఆకృతులపట్ల స్టీవ్‌జాబ్స్‌కు ఉన్న ఆసక్తే, తను ఆపిల్ కంప్యూటర్‌ను రూపొందించేందుకు ప్రేరేపించింది.

వీళ్ళందరూ తమ ఆసక్తిని చిన్నవయస్సులోనే అవగతం చేసుకున్నారు. కాలగమనంలో దానిని పెంచుకున్నారు. తమలోనున్న చిన్నారిని కూడ చైతన్యవంతంగా ఉంచుకున్నారు. తమలోనున్న పసితనపు చైతన్యమే, తమను సరైన మార్గంలో నడిపిస్తుంటుందనే విషయాన్ని అవగతం చేసుకున్నారు.

మనలో చాలామంది పెరిగేకొలదీ, ఆ పసితనపు భావోద్వేగాలను కోల్పోతున్నాము. ఈ ప్రపంచం కూడ మనలను 'ఇంకా చిన్నపాపలాగ ప్రవర్తించకు. నీ వయస్సుకు తగిన విధంగా ఉండు' అంటూ చెబుతూనే వుంటుంది. బాధ్యతలు, వేదనలు, సమస్యలు, విధులు అంటూ అన్నీ మనలను చుట్టుముడుతున్నప్పుడు మనం పరిపక్వత చెందాల్సిన స్థితికి చేరుకుంటున్నాము. అది మనలోనున్న పసితనపు భావోద్వేగాలను నొక్కిపెట్టి, కనిపించకుండా చేస్తోంది. పిల్లల ఆసక్తి, పెద్దల అనుభవం కలసిపోతున్నప్పుడు మనము విజయపథంలోకి అడుగు పెడుతున్నాము. మనలోనున్న పసితనాన్ని వెదకడం ఎలాగ?



**ఆటలు :** ఒక్కొక్కరోజు కొన్ని నిముషాలపాటైనా ఏదైనా ఆటను ఆడండి. ఆవిధంగా ఆడుతున్నప్పుడు మీకు సంతోషంగా అనిపించడమనేది ముఖ్యాతిముఖ్యం. ఆటలలో ఓడిపోయి, దానివలన మానసిక ఒత్తిడిని పెంచుకోవడం తప్పు. జయాపజయాలను గురించి కలత చెందని విధంగా ఆటలను ఆడండి.

**విశ్రాంతి :** రోజూ విశ్రాంతి సమయం మీకు అత్యంతావశ్యకం. ఆ సమయాన్ని ఆలోచించేందుకు కేటాయించుకోండి. ప్రత్యేక హక్కుల (పేటెంట్ రైట్స్) కార్యాలయంలో గుమాస్తాగా ఉద్యోగ విధులను నిర్వహిస్తుండేవాడు ఐన్‌స్టీన్. అక్కడ విశ్రాంతి సమయంలో ఆయన ఆలోచించి రూపొందించినవే, ఆయనను మానవజాతిలో మహత్తరమైన శాస్త్రవేత్తగా మార్చేసింది. గణిత మేధావి మరియు రచయిత అడా లవ్లేస్, కంప్యూటర్‌ను కనిపెట్టేందుకు 120 సంవత్సరాలకు ముందే దానిని గురించి వ్రాశాడు. ఇంట్లో విశ్రాంతి సమయములో ఆయన వ్రాసిన సమాచారం అది.

**ప్రశ్నలు :** పిల్లలు ఎప్పుడైనా ప్రశ్నించేందుకు వెనక్కి తగ్గడమనేది ఉండదు. పెద్దలు నోరు తెరిచి అడిగేందుకు వెనక్కి తగ్గుతుండే ప్రశ్నలను, పిల్లలు సర్వసాధారణంగా అడుగుతుంటారు. వాళ్ళకు కావలసినవి జవాబులు. ఆ జవాబులు దొరికేంతవరకు అడుగుతూనే వుంటారు. పెద్దయిన తరువాత మనమే కొన్ని కొన్ని ఊహించుకుంటూ ప్రశ్నించడాన్ని నిలిపివేస్తున్నాము. ఒక దీవిలో నివసించే జీవులకు, ప్రక్కనున్న దీవిలో జీవిస్తోన్న జీవులకు మధ్య ఎందుకు తేడాలున్నాయనే ప్రశ్నను, తనలో తాను ప్రశ్నించుకోవడము వలన డార్విన్, దానికి తగిన జవాబును కనిపెట్టాడు. అదే జీవుల యొక్క ఆకృతిని గురించిన నిజాలను ఈ ప్రపంచానికి తెలియజేసింది. మీ ప్రశ్నలకు జవాబులను వెదుకుతూ ఉండండి.

**స్నేహం :** పిల్లలు అందరితో తేలిగ్గా కలసిపోతుంటారు. ఎక్కడ కూడ సిగ్గుపడుతూ ఒంటరితనంతో ఉండిపోరు. చిన్నప్పటి స్నేహాలను వదిలేసుకోకుండా ఆ యా స్నేహాలను మరింతగా బలపరుచుకోండి. స్టీవ్‌జాబ్స్, స్టీవ్ వోస్నియాక్‌లు చిన్నప్పట్నుంచి మంచి స్నేహితులు. ఆ స్నేహబంధమే వారిని కలసిపోయేట్లుగా చేసి, 'ఆపిల్ సంస్థ'ను ప్రారంభించే విధముగా చేసింది.

**ఆసక్తి :** విద్యుత్తును కనిపెట్టిన బెంజిమన్ ఫ్రాంక్లిన్ ఆసక్తితో గాలిపటాన్ని ఎగురవేసి ఆడసాగాడు. తద్వారా మెరుపు కూడ విద్యుత్తేనని నిరూపించాడు. ఒక రాయిని, ఈకను పైనుంచి కిందికి వేస్తే ఏది ముందుగా క్రింద పడుతుందనే విషయాన్ని లెక్కించి,భూమి యొక్క గురుత్వత్వరణం గురించి అవగతం చేశాడు గెలీలియో.

**కల :** ఈ పరీక్షలో మార్కులు తగ్గితే ఏం చేయాలి? ఈనెల తగ్గిన అమ్మకాలను ఏవిధంగా సరిచేయాలి? కార్యాలయంలో ముగించని పని విషయమై తిట్లదండకాన్ని అందుకుంటామా? ఇతని దగ్గర అప్పు అడిగాము కదా, ఒకవేళ ఇతను అప్పును ఇవ్వకపోతే ఏం చేయాలి? ఈవిధంగా తలనొప్పి పుట్టించే ప్రశ్నలు ఒక ప్రక్కన ఉన్నప్పటికీ, ఇంకొకప్రక్క కలలు కనడాన్ని నిలిపేయవద్దు. వర్తమాన కాలపు సమస్యలను దాటుకుని, భవిష్యత్తుకాలానికి తగిన నమ్మకానికి కలలే ద్వారాలను తెరుస్తుంటాయి. ఈవిధంగా మీలోనున్న చిన్నారిని అన్వేషిస్తే, సంతోషానందాలతో విజయపథాన్ని చేరుకోవచ్చు. ●



# అన్వేషణతో విజయాలను సాధించిన సూపర్ హీరోలు!

'ఈ రంగంలో నేను ఈ సాధనను చేయాలనుకుంటున్నాను' అంటూ పలువురు అన్వేషణలో మునిగిపోతుంటారు. అప్పుడు ఎదురవుతుండే సమస్యలు, కాళ్ళకు గొలుసుల్లాగ చుట్టుకు పోతుంటాయి. అయితే, 'నేను చేయగలను'అని దృఢచిత్తముతో ముందుకు సాగితే, దేనినైనా సాధించవచ్చు. ఆవిధంగా సాధించిన కొంతమంది సూపర్ హీరోలను గురించిన సమాచారం :




**ఉడీ అలెన్ :** హాలీవుడ్ చలన చిత్రాలను చూస్తుండేవారికి ఈయన గురించి చక్కగా తెలుసు. కాలగమనంలో మరుగైపోని చలన చిత్రాలకు దర్శకత్వం వహించాడు. నాలుగు సార్లు ఆస్కార్ బిరుదులను పొందిన సాధకుడు. అయితే, యువ ప్రాయములో న్యూయార్క్ విశ్వవిద్యాలయంలో చలనచిత్రకళకు సంబంధించిన డిగ్రీ చదువును, చదువుతున్నప్పుడు, పలుమార్లు ఫెయిల్ అయ్యాడు. ఒక దశలో కళాశాల నుంచి బహిష్కరించబడ్డాడు. చదివి, డిగ్రీ పొందలేకపోయినప్పటికీ, తను అనుకున్నది సాధించి చూపించాడు.



**గాబ్రియేల్ జీసస్ :** బ్రెజిల్ దేశానికి చెందిన ప్రఖ్యాత కాలిబంతాట వీరుడు. చిన్న వయస్సులో వీధులలో కాలిబంతాటను ఆడటాన్ని మొదలుపెట్టిన గాబ్రియేల్‌కు, తమ దేశం కోసం కాలిబంతాటను ఆడాలనే కల. 2014 వ సంవత్సరములో ప్రపంచ కాలి బంతాట పోటీలు బ్రెజిల్ దేశంలో నిర్వహించబడినప్పుడు, చెప్పులు లేని పాదాలతో, వీధులలో రంగులు పూసే పనిని చేసిన వ్యక్తి. కాలిబంతాట పోటీలను పొరుగింటి టీ.వి.లలో చూస్తుండేవాడు. నిరంతర ప్రయత్నాలతో, తన ప్రతిభను నిరూపించి, ఈరోజు బ్రెజిల్ కాలిబంతాట జట్టులో చోటును సంపాయించుకున్నాడు. ఇవాళ సంవత్సరానికి 38 కోట్ల రూపాయలను సంపాయిస్తున్నాడు.



**హోవర్డ్ స్కుల్జ్ :** స్కార్‌బక్స్ సంస్థ ప్రారంభంలో కాఫీ విత్తనాలను మాత్రమే విక్రయిస్తుండేది. వాడకందారులు సౌకర్యవంతముగా కూర్చుని కాఫీని సేవించే విధముగా కాఫీ దుకాణాలను ప్రారంభించాలనేది హోవర్డ్ స్కుల్జ్ కల. ఆ సమయంలో ఆయన సదరు సంస్థలో ఉద్యోగి. ఆయన చెప్పిన ఈ ఆలోచనను సంస్థ అంగీకరించలేదు. ఉద్యోగానికి రాజీనామా చేసిన స్కుల్జ్, రెండే రెండు సంవత్సరాలలో బాగా సంపాయించి, స్కార్‌బక్స్ సంస్థను కొనుక్కున్నాడు. నేడు అమెరికాలో మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా స్కార్‌బక్స్ కాఫీ షాపులున్నాయి. తన యొక్క నిరంతర అన్వేషణే, తన విజయానికి కారణం.



**స్టాన్లీ స్మిత్ :** అమెరికా దేశానికి చెందిన ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుడు. అమెరికా ఎనిమిది సార్లు టెన్నిస్ కప్పులను అందుకునేందుకు కృషి చేసిన క్రీడాకారుడు. అయితే, చిన్న వయస్సులో క్రీడామైదానంలోకి అతనికి అనుమతి లభించేది కాదు. 'సమయానికి రావడం లేదు. క్రీడ పట్ల శ్రద్ధ లేదు'అంటూ అతడిని దూరముగా నెడుతుండేవారు. క్రీడాపోటీలు జరుగుతున్నప్పుడు, క్రీడామైదానానికి బయట నిలబడి,బంతిని పట్టుకుని లోపలకు విసిరేందుకు కూడ అనుమతి లభించలేదు. అయితే, తన అన్వేషణ టెన్నిస్ అనుకుంటూ దృఢచిత్తంతో సాధించడం జరిగింది. అనంతరం స్టాన్లీ స్మిత్ 'యునైటెడ్ స్టేట్స్ టెన్నిస్ అసోసియేషన్'కు శిక్షకునిగా బాధ్యతలను నిర్వహించడం జరిగింది. అలాగే తన స్వంత టెన్నిస్ అకాడమీని కూడ నిర్వహిస్తున్నాడు.

**హారిసన్ ఫోర్డ్ :** ప్రముఖ హాలీవుడ్ నటునిగా ఈయన ప్రపంచమంతటికీ తెలుసు. అయితే, చిన్న వయస్సులో ఆయన పడని కష్టాలంటూ లేవు. ప్రారంభ దశలో చిన్న చిన్న వేషాలలో నటిస్తుండేవాడు. కానీ, అవకాశాలు, ఆదాయం చాలా తక్కువ. ఒకానొక దశలో భార్యాబిడ్డలను పోషించేందుకు తాపీమేస్త్రీగా పని చేయడం జరిగింది. అయినప్పటికీ, చలనచిత్ర అవకాశాలను వెదకడం మానేయలేదు. మరలా అవకాశాలను చేజిక్కించుకుని, తన ప్రతిభను నిరూపించుకున్నాడు. అనంతరం కీర్తిప్రతిష్టలతో ప్రముఖ నటునిగా స్థిరపడ్డాడు.





**అమాన్షియో ఓర్టేగా :** స్పెయిన్ దేశంలో ఒక సాధారణ రైల్వే ఉద్యోగి కుటుంబంలో జన్మించిన ఓర్టేగా, పేదరికం వలన చదువుకోలేకపోయాడు. చొక్కాలను కుడుతుండే ఒక చిన్న దర్జీ అంగడిలో పనికి చేరాడు. దేశవ్యాప్తంగా బట్టల దుకాణాలను ప్రారంభించి, వ్యాపారం చేయాలనేది ఆయన కల. కఠోరశ్రమతో ఆయన కల నిజమయ్యింది. నేడు, ఆయన స్థాపించిన ZARA సంస్థకు చెందిన షోరూములు ప్రపంచవ్యాప్తముగా ఉన్నాయి. ఐరోపాలో మూడవ ఐశ్వర్యవంతునిగా అమాన్షియా ఓర్టేగా గుర్తింపును పొందడం జరిగింది. అన్వేషణలో ఏమాత్రం వెనక్కి తగ్గని గుణమే ఆయన విజయరహస్యం.

**రేమండ్‌గ్రాఫ్ :** పేదింటి పిల్లవాడైన రేమండ్ గ్రాఫ్, చిన్నప్పట్నుంచి పేపర్ కప్పులు, మిల్క్‌షేక్ అంటూ పలు వస్తువులను వీధులలో తిరుగుతూ అమ్ముతుండేవాడు. ప్రపంచవ్యాప్తముగా ప్రసిద్ధిచెందిన విధంగా ఒక సంస్థను నెలకొల్పాలనేది రేమండ్ గ్రాఫ్ కల. 52 యేళ్ల ప్రాయంలో మెక్ డోనాల్డ్ సంస్థను స్వంతం చేసుకున్నాడు. అమెరికాలో ఒక చిన్న దుకాణంలాగ ఉన్నదానిని, ఈ రోజు ప్రపంచవ్యాప్తముగా రెస్టారెంట్‌లను నిర్వహించే సంస్థగా రూపొందించాడు.





**సోయ్‌చిరో హోండా :** పేదింటిలో పుట్టి, చిన్న వయస్సులోనే తండ్రి చేస్తోన్న పనులకు సాయపడుతుండేవాడు హోండా. నానాఇబ్బందులతో చదువును ముగించిన హోండా, కుటుంబానికి సాయపడేందుకు ఒక మెకానికల్ ఉద్యోగంలో చేరాడు. ఒక మోటారుసైకిల్‌ను రూపొందించాలనేది అతని కల. సైకిళ్ళకు పాత యంత్రాలను జోడించి, వాటిని నడుపుతూ తన ప్రతిభను అభివృద్ధి పరుచుకున్నాడు. ఒక్కొక్క మెట్టు పైకి ఎదుగుతూ హోండా సంస్థను ప్రారంభించాడు. ఈరోజు హోండా సంస్థను గురించి తెలియనివారంటూ లేరు. సదరు అన్వేషణే సోయ్‌చిరో హోండా యొక్క ఆయుధం. పట్టుదల, నిరంతర ప్రయత్నమే ఆయన పెట్టుబడి. ●


రామ్‌రాజ్

# తేటతెలుపు

భావనలు

**THEATA TELUPU**

తెలుగు మాసపత్రిక

సంపుటి - 7 సంచిక - 3

జూన్, 2024

విలువైన ప్రచురణ - లోకజ్ఞానసూచిక

గౌరవ సంపాదకులు

**కె.ఆర్. నాగరాజన్**

సంపాదకుడు

**టి.జె. జ్ఞానవేల్**

కార్యనిర్వాహక సంపాదకుడు

**ఐ. అరుణ్**

పుస్తక అలంకరణ - సమాచార సేకరణ
తరు మీడియా (ప్రై) లిమిటెడ్
నెం : 10/55, రాజు స్ట్రీట్,
వెస్ట్ మాంబళం, చెన్నై - 600033.
email: contacttharu@gmail.com



ఈ పుస్తకంలోని ఏ ఒక్క భాగమూ ముద్రాపకుని వ్రాత పూర్వకమైన ముందస్తు అనుమతి పొందకుండా మలి ముద్రణ చేయడమో, అచ్చు మరియు అంతర్జాల ముద్రణా విధానాలలో మలి ముద్రణ చేయడమో, కాపీరైట్ చట్టరీత్యా నిషేధించబడినది.



Published by
**K.R. NAGARAJAN**
Published from
10, Sengunthapuram, Mangalam Road
TIRUPUR-641604, TAMILNADU
Phone No : 0421- 4304106
Cell No : 98422 74137



# అన్వేషణ సూక్తులు!

- దేనికోసం నువ్వు వెదుకుతున్నావో, అదే నిన్ను వెదుకుతోంది.
- ప్రశాంతతను వెదుకుతూ ఎక్కడెక్కడికో పయనించినవారు, చివరకు ఇంటికి చేరుకోగానే ప్రశాంతతను కనిపెడుతున్నారు.
- ఒక్కొక్క అపజయం ఒక అనుభవం; ఒక్కొక్క నష్టం ఒక లాభం; ఒక్కొక్క మార్పు ఒక హెచ్చరిక; కనిపించకుండా పోతుండే ఒక్కొక్కటి, ఒక అన్వేషణ.
- జీవనమార్గములో అన్వేషణ ముగింపులేనిది... జీవితంలో ఒక్కొక్క స్థితిలో మనిషి దేనినో ఒకదానిని వెదుకుతుంటాడు. దానిని అందుకున్న తదనంతరం ఇంకొకదానిని వెదుకుతుంటాడు. ముగింపులేని అన్వేషణే మనలను ఉన్నతస్థాయికి తీసుకెళుతుంటుంది.
- ఒక వంతు ప్రతిభ, రెండు వంతులు అన్వేషణ, మూడు వంతులు సహనం...ఈవిధంగా మిమ్మల్ని మీరు సిద్ధపరుచుకున్నప్పుడే మీ యొక్క లక్ష్యాన్ని చేరుకోగలరు.
- వెదికి వెదికి ఒక పనిని చేసి ముగించేంతవరకు 'అది సాధ్యం కాదు' అంటూ పలువురు నిరాశావహ భావనలతో చెబుతుంటారు.
- ఒక్కొక్కరోజూ పురోగమిస్తుండటమే నిజమైన అన్వేషణ.
- నమ్మకంతో అన్వేషణను మొదలుపెడితే చాలు, ఆ నమ్మకమే మిమ్మల్ని సగం దూరం తీసుకెళుతుంటుంది.
- అపజయాలు మీ యొక్క అన్వేషణను అడ్డుకునేవిగా ఉండకూడదు. అవి మీకు మార్గదర్శకాలుగా ఉండాలి.
- ఈరోజు కఠినమైనదిగా ఉండొచ్చు. రేపు మరీ దారుణమైన రోజుగా ఉండొచ్చు. ఆ తరువాత ఆత్మవిశ్వాస కాంతిపుంజాలు కన్నులలో తెలియవచ్చు. కాబట్టి అన్వేషణను వదిలేయరాదు.
- జీవితంలో కొన్ని ప్రయత్నాలను వదిలేయవచ్చు. అయితే ఎట్టి పరిస్థితులలో అన్వేషణను వదిలేయవద్దు. అదే మీ జీవితాన్ని అర్థవంతంగా మార్చేస్తుంటుంది.
- ఈరోజు మీ యొక్క పరిస్థితి ఏవిధంగానైనా ఉండొచ్చుగాక. అయితే, ముగింపులో ఒకరోజు మీరు వెదికి దానిని అందుకుంటారు. ఎంతటి చీకటి గుహలో చిక్కుకుపోయినప్పటికీ, దాని యొక్క ముగింపులో వెలుగుబాట కనబడుతుంది.



◖ మీరు దేనిని వెదుకుతున్నారో, దానికి తగిన కృషిని చేస్తే, ఖచ్చితంగా అది లభిస్తుంది. కాబట్టి ప్రయత్నాన్ని వదిలేయవద్దు.

◖ మీరు నిదానంగా వెళుతున్నారా? వేగాతివేగంగా వెళుతున్నారా అనేది ప్రధానం కాదు. పయనాన్ని ఆపేయకుండా ఉంటే చాలు. లక్ష్యాన్ని సాధించవచ్చు.

◖ ఒక అన్వేషణలో అపజయం అనేది ఒక మూలకు నెట్టివేసే విషయం కాదు. అదొక అవకాశం. మరలా ఇంకొకసారి అత్యుత్తమంగా ప్రయత్నించి, విజయాన్ని అందుకునేందుకు లభిస్తుండే అవకాశం.

◖ జీవితంలో పలు అపజయాలను ఎదుర్కొన్న ఒకతను, 'పరాజితుడు'అనే ముద్రను పొందడం లేదు. అతను, తన అన్వేషణను కొనసాగించినట్లయితే, అతనికి విజయం సుసాధ్యం.

◖ నీసంతోషాన్నిఇతరులదగ్గర్నుంచిఎదురుచూడవద్దు.అది నీకు ఒంటరితనాన్నే అందిస్తుంటుంది. నీ సంతోషాన్ని నీలోనే అన్వేషించు. సంతోషంతో ఉంటుంటావు.

◖ అన్వేషణ కొనసాగించే జీవులకే ఆకలి వేస్తుంటుంది. అన్వేషణ కొనసాగుతున్నంత కాలము జీవితం రుచికరముగా ఉంటుంటుంది. మనం దేనిని వెదుకుతున్నామో, అలాగే మారిపోతుంటాం.

◖ ప్రతిభావంతులు మాత్రమే తాము వెదికినవాటిని పొందుతారని అనుకోవద్దు. ఏమాత్రం వెనుకడుగు వేయకుండా పోరాట పటిమతో అన్వేషిస్తుండేవారే, తాము అనుకున్నది సాధించగలరు.

◖ జీవితంలో ఓటమిని ఎదుర్కొన్న పలువురు, ప్రయత్నం చేయనివారు కాదు. తాము అన్వేషిస్తోన్నదానిని సమీపిస్తోన్న తరుణంలో చేతులు దులిపేసుకుంటుండేవారే ఓడిపోతుంటారు.

◖ జీవితంలో అన్వేషణ లేకపోయినట్లయితే, నిలిచిపోయిన నీరులాగ పాచిపట్టి నిరుపయోగంగా మారిపోతుంటాము. నదిలాగ పరుగులు పెడుతూనే ఉండండి. అప్పుడే జీవితంలో వసంతం వెల్లివిరుస్తుంది.

◖ జీవితమే ఒక అన్వేషణ. హాల్లో వుంటే టీ.వి రిమోట్‌ను వెదకాలి, గదిలో వుంటే ఏ.సి. రిమోట్‌ను వెదకాలి, బయటకు వెళుతున్నప్పుడు తాళాన్ని వెదకాలి. దేనిని వెదుకబోతున్నామనే విషయాన్ని గ్రహించి, అన్వేషణ చేసినట్లయితే, ప్రశాంతంగా జీవించవచ్చు. అన్వేషణే జీవితాన్ని ముందుకు నడిపిస్తుంటుంది.

◖ దాని పేరు అన్వేషణ కాదు. ఆ తరువాతి స్థాయి. దానిని 'పురోగమనం'అనికూడచెప్పొచ్చు.దానినేమనంవెదుకుతున్నాము. దృష్టి మళ్ళించకుండా అదే మార్గంలో వెళ్ళినట్లయితే, వెదకినది ఖచ్చితంగా దొరుకుతుంది.

◖ ఈ జీవితమే ఒక అన్వేషణ. దానికోసం వెదికి వెదికి మనస్సు అలసిపోతోందే?!

◖ అన్వేషణ ఉన్నప్పుడే జీవితము ముందుకు సాగుతూనే ఉంటుంది. అన్వేషణలేని జీవితం, సముద్రంలో వదలిన కాగితపు పడవలాగ దిక్కు తెలియకుండా మునిగిపోతుంటుంది.

◖ అన్వేషణ చేస్తున్నంతసేపు ఈ జీవితంలోని పలు అందమైన తరుణాలను మనం గ్రహించేందుకు కుదురుతుంది. సదరు అన్వేషణ మారుతూనేవుంటుంది. అన్వేషణ మాత్రమే నిరంతరం.

◖ వెదుకు, వెదుకు, నీ హద్దులు తెలిసేంతవరకు పరుగులు పెట్టు. విజయం నిన్ను భుజం తట్టేంతవరకు వెదకుతూనేవుండు. విజయం ఎంతో దూరంలో లేదు.

◖ ఏదో ఒక దానిని కోల్పోవడం ద్వారా ఏదో ఒక దానిని పొందుతామని సమాధానపడుతుండే మనస్సు, జరిగిన నష్టాలను తలచుకుంటూ వేదన పడటం లేదు. ఆత్మవిశ్వాసంతో అన్వేషణ కొనసాగుతుంటుంది.

◖ దేనిని మనము వెదుకుతున్నామో, ఆ విషయమై మనము అలసిపోతుంటాము. అన్వేషణలో మునిగిపోయి, అన్వేషణ యొక్క జవాబుగా మనమే మారిపోతుండటమనేది, మన జీవితంలో మనకు తెలియని విషయం.

◖ నేత్రాల అన్వేషణలో లేదు జీవితం. ఎదురుదెబ్బలతో కూడిన అన్వేషణలో ఉంటుంది జీవితం.

◖ అన్వేషణ నిలిపివేస్తున్నప్పుడు, అనుకున్నది దొరికినట్లన్న మాట. ఆ తరువాత కూడ అన్వేషణ కొనసాగాలి.

◖ ఆకాశం పరిమితి కాదు, మీ కలలు ఎగరడానికి వేచియున్న తెరచాప (కేన్వాస్). అన్వేషణతో అది సాధ్యం.

◖ ఉత్సుకత, కల్పనశక్తి మరియు పట్టుదల అనే త్రిముఖ విధానం శాస్త్రీయ అన్వేషణలకు మూలాధారం.

◖ అన్వేషించడం, తెలియనివాటిని చేరుకోవడం మన యొక్క స్వభావం. అన్వేషించకపోవడమే నిజమైన వైఫల్యం.

◖ ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి అన్వేషణ ఒక అద్భుతమైన మార్గం. ●



# జ్ఞానమును వెదకండి!

నదీతీరాన పయనిస్తోన్న ఓ యువకుడు, మండుటెండలో అలసిపోయి ఒక చెట్టునీడన సేదతీరాడు. అక్కడొక సన్యాసి ఉన్నాడు. ఆ యువకుడు ఆకలితో ఉండటాన్ని గమనించిన ఆ సన్యాసి, తన సంచిలోని ఆహారాన్ని బయటపెట్టి, ఆ యువకునితో పంచుకున్నాడు. అప్పుడు ఆ యువకుడు ఒక విషయాన్ని గమనించాడు. ఆ సన్యాసి సంచిలో ఎంతో విలువైన వజ్రం ఉంది. ఆ యువకునికి ఆశ్చర్యంగా అనిపించింది. ఈ సన్యాసికి వజ్రం ఎందుకు అనుకుంటూ, ఆ యువకుడు ఆలోచించాడు. అతనికి వజ్రం పనికిరానిదైతే, తను దానిని అడిగి తీసుకుంటే ఎలా ఉంటుందనుకుంటూ, ''స్వామీ! నేను బతుకు తెరువు కోసం వేరే ఊరుకు వెళ్తున్నాను. ఆ వజ్రాన్ని నాకు ఇస్తే, ప్రశాంతంగా జీవిస్తాను''అని అడిగాడు.

సన్యాసి ఏమాత్రం నిరాకరించకుండా ఆ వజ్రాన్ని యువకునికి ఇచ్చాడు. ''ఇది నాకు అక్కర్లేదు. దారిలో కనబడింది. సరేలే అనుకుంటూ సంచిలో పెట్టుకున్నాను''అని చెప్పాడు సదరు సన్యాసి. ఆ వజ్రంతో సదరు యువకుడు, తన ఊరులోనున్న పొలాలు అన్నింటినీ కొనుక్కోవచ్చు. తన ఊరులో అత్యంత ధనవంతునిగా మారిపోవచ్చు. ఆ యువకుడు, సన్యాసికి కృతజ్ఞతలను తెలియజేసి ఇంటికి బయలుదేరాడు.

అయితే, కొన్ని నిముషాల తరువాత పరుగులు పెట్టుకుంటూ వచ్చి, ఆ సన్యాసి పాదాలపై పడి, ప్రణమిల్లాడు. ''ఈ వజ్రం నాకు వద్దు స్వామీ. నేను అడిగిన వెంటనే ఏమాత్రం వెనక్కి తగ్గకుండా నాకు వజ్రాన్ని ఇచ్చేశారు. ఆ మనస్సు, ఈ వజ్రం కంటే విలువైనది. ఆవిధమైన మానసిక స్థితిని పొందేవిధంగా నాకు శిక్షణ ఇవ్వండి'' అని వేడుకున్నాడు.

సన్యాసి నవ్వుతూ, ''నువ్వు తిరిగి వస్తావని అనుకున్నాను. నువ్వు ఆలోచించావు. ఈ వజ్రం కంటే నీ మెదడు విలువైనదనే విషయాన్ని అర్థం చేసుకున్నావు''అని చెప్పి, జ్ఞానసంపదను వెదికే మార్గాన్ని గురించి బోధన చేశాడు.

''గ్రంథాలను అధ్యయనం చేయడం మాత్రమే జ్ఞానం కాదు. నిరంతర ప్రయత్నం, అలసట లేకుండా పురోగమించే లక్షణం ఉండాలి. అపజయాన్ని గురించిన ఆందోళన, ఇతరుల నుంచి ఎదురయ్యే ఎగతాళి, ఈర్ష్యాద్వేషాలు మొదలైనవాటిని బహిష్కరించి, అణకువతో ఈ పయనాన్ని మొదలుపెట్టాలి. ఆశావహమైన మానసిక స్థితి, నేర్చుకోవాలనే తపన, ఉన్నట్లయితే, విలువైన జ్ఞానసంపద పొందవచ్చు. జ్ఞానాన్ని పొందేందుకు కాలనిర్ణయ పట్టిక అవసరం లేదు. మనం ఎంత జ్ఞానసంపదను పొందామనే విషయాన్ని అంచనా వేసేందుకు ఎటువంటి పరికరాలు లేవు.

పలు పోరాటాలను ఎదుర్కొని, కొన్ని కొన్ని అపజయాలను అనుభవించి, ఆ తరువాతే సంపూర్ణమైన జ్ఞానసంపదను పొందేందుకు కుదురుతుంది. తప్పులను చేయకుండా ఉండటం ఎలాగ అనే విషయాన్ని పాఠశాలల్లో, కళాశాలల్లో నేర్పిస్తుంటారు. అయితే జీవితం, మనకు తప్పులను చేసిన పిదప పాఠాలను బోధిస్తుంటుంది. జ్ఞానాన్ని వెదికే పయనములో ఎక్కువగా నేర్చుకుంటున్నప్పుడు తప్పులు, పోరాటాలు తగ్గిపోతుంటాయి.

ఈ ప్రపంచంలో డబ్బుతో కొనుక్కోగలిగిన బంగారం, వజ్రాల కంటే జ్ఞానం మహత్తరమైనది. ఆ జ్ఞానసంపద ఉన్నట్లయితే, దేనినైనా సాధించగల శక్తి లభిస్తుంటుంది. కాబట్టి జ్ఞానసంపదను వెదుకు''అంటూ బోధించాడు. ●



# విజయాన్ని అన్వేషించండి!

**జీవితంలో విజయం అంటే ఏమిటి? ఒక్కొక్కరూ దీనికి వేర్వేరు కొలమానాలను పెట్టుకునివున్నారు.**

ఒక పరీక్ష. ఆ పాఠ్యాంశానికి చెందిన పాఠాలను చదివి, 35 మార్కులతో ఉత్తీర్ణుడవుతున్నాడు ఒక విద్యార్థి. అతని కుటుంబము సంతోషంతో సంబరం చేసింది. వీధిలోనున్న వారందరికీ తీపి పదార్థాలను అందిస్తూ, తన విజయాన్ని అందరితో పంచుకున్నాడు ఆ విద్యార్థి. కారణం, అతనికుటుంబంలో ఎవ్వరూ ఈస్థాయికి కూడ చదువుకోలేదు. అదే వీధిలో ఇంకొక విద్యార్థి. 96 శాతం మార్కులతో ఉత్తీర్ణుడయ్యాడు. కానీ, వాళ్లింట్లోని వారందరూ శోకసముద్రంలో మునిగిపోయారు. రాష్ట్రంలో అగ్రస్థానములోనున్న కళాశాలలో చదువుకోవాలని ఆ విద్యార్థి ఆశించాడు. ఇంకొక రెండు మార్కులను పొందివున్నట్లయితే, అది సాధ్యమైవుండేది. ఆ ఆశ నెరవేరకపోవడం వలన, అన్ని మార్కులను సాధించినప్పటికీ, అతనికి సంతోషం లేదు.

మరైతే విజయం అంటే ఏమిటి?

సివిల్ సర్వీసు పరీక్షను వ్రాసి, మూడు దశల పరీక్షలను దాటి విజయాన్ని సాధించినవారే గౌరవనీయులైన అధికారులుగా మారేందుకు కుదురుతుంది. ఆ పరీక్షలో అధిక మార్కులను పొందినవారు ఐ.ఏ.ఎస్ అధికారులుగా బాధ్యతలను స్వీకరించడం జరుగుతుంటుంది. ఆ తదనంతర స్థాయి మార్కులను పొందినవారు, ఐ.ఎఫ్.ఎస్., మరియు ఐ.పి.ఎస్ అధికారులుగా బాధ్యతలను స్వీకరించడం జరుగుతుంటుంది. ర్యాంకు వరుస క్రమములో ఈవిధంగా ఉద్యోగ బాధ్యతలు అప్పగించబడుతుంటాయి. 700, 800 కు దిగువ ర్యాంకులకు సాధిస్తుండేవారికి ఏమంత ప్రాధాన్యతలేని సేవారంగంలో ఉద్యోగ బాధ్యతలు అప్పగించబడుతుంటాయి. 700 లకు తక్కువ ర్యాంకులను పొందిన పలువురు, తమకు లభించిన ఉద్యోగాలలో చేరిపోతుంటారు. అయితే నూరవ ర్యాంకును పొందిన ఒకరు, మరలా రానున్న సంవత్సరంలో ప్రయత్నించక తప్పదు. అతనికి దానికంటే ఉన్నతమైన ఉద్యోగాన్ని పొందటమే విజయంగా అనిపిస్తుంటుంది.

ఎన్నికలలో అధికమైన స్థానాలలో విజయాన్ని సాధించిన ఒక రాజకీయ పార్టీకి, అధికారాన్ని అందుకునేందుకు కొంతమంది ఆదరణ అవసరమవుతుంటుంది. అయితే రెండవ మరియు మూడవ స్థానాలలో విజయాలను సాధించిన పార్టీలు కలసిపోయి అధికారాన్ని చేజిక్కించుకోవడం జరుగుతుంటుంది. ఇటువంటి ఊహించని సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. ప్రథమస్థానాన్ని పొందిన పార్టీకి విజయమా? రెండవ, మూడవ స్థానాలను పొందిన పార్టీలకు విజయమా?

క్రికెట్ పోటీ ఫైనల్స్ వరకు చేరుకుని, అపజయాన్ని ఎదుర్కొన్న జట్టు శోకసముద్రంలో మునిగిపోతుంటుంది. రెండవ స్థానాన్ని పొందిన విషయాన్ని కూడ ఆ జట్టు ఆనందకరమైన విషయంగా భావించదు. అయితే, నాలుగవ స్థానంలోనున్న జట్టు ఉత్సాహంతో ఉంటుంటుంది. సెమీ ఫైనల్స్‌కి చేరుకోవడమే ఒక పెద్ద సాధనగా ఆ జట్టు భావిస్తుంటుంది.

ఈ ఉదాహరణలు మనకు చెబుతోన్న నిజం ఏమిటంటే, విజయం అనేదానిని ఒక్కొక్కరూ ఒక్కొక్కవిధంగా చూస్తున్నారు. మనం దేనిని ఎదురుచూస్తున్నామో, అది జరిగితే విజయం. అనుకున్నట్లుగా జరుగనట్లయితే, అపజయం. కాబట్టి మీ యొక్క సాధనలను మీ యొక్క ఎదురుచూపుతో అంచనా వేసి చూడండి.

సులభంగా విజయం లభించినప్పుడు, అదొక అదృష్టం అని కొంతమంది భావిస్తుంటారు. అపజయాల తదనంతరం నిరంతర కృషితో ప్రయత్నించి పొందే విజయానికి రుచి అధికం. చిన్నవి, పెద్దవిగా పలు విజయాలు, అపజయాల కలయికే జీవితం. పాత అపజయాలను తలుచుకుంటూ వ్యథాభరితులైపోకుండా, పాత విజయాలను అంచనా వేస్తూ ఉత్సాహంతో కొత్త విజయాలను వెదకండి. ●





# కలలను వెదకండి!

జీవితంలో ఒక్కొక్కరికీ, ఒక మహత్తరమైన కల ఉంటుంది. ఇంకా కొన్ని చిన్న చిన్న కలలు ఉంటుంటాయి. కలలను సాకారం చేసుకునేందుకైన పయనమే ఒకరిని జీవితపర్యంతం హుషారుగా కార్య నిర్వహణ చేయిస్తుంటుంది. పోరాడే శక్తిని అందిస్తుంటుంది. మనం దగ్గరయ్యే కొలదీ, అది దూరంగా వెళుతుండటాన్ని అవగతం చేస్తుంటుంది. నిరంతర ప్రయత్నం చేయనివారు, మధ్యలో తొలగిపోతుంటారు. వాళ్ళ యొక్క కల నిరాశగానే మిగిలిపోతుంటుంది. ఆ తదనంతరం వారి యొక్క జీవితం అర్థంలేనిదిగా మారిపోతుంటుంది.

మన కలలను మనం సాకారం చేసుకోవడానికి అడ్డుపడుతుండే శత్రువులు బయట ఎక్కువగా లేరు. ఒకరిలో దాగివున్న సోమరితనం, సందేహం, భయం, సందిగ్ధత, నిర్ణయం తీసుకోలేని మానసిక స్థితి మొదలైనవి అతని యొక్క శత్రువులు. ఆ శత్రువులను ఓడించగలిగితే, ఏ కల అయినా చేతికి అందేటంత దూరంలో ఉంటుంది.

అన్ని కలలు నెరవేరినట్లయితే మనకు ప్రశాంత జీవితం లభిస్తుందని అనుకుంటుంటాము. సరైన కలను ఎంపిక చేసుకున్నప్పుడు మాత్రమే అది సాధ్యం. లేకపోతే విపరీతమైన పరిస్థితులు ఎదురవుతుంటాయి. ఈ క్రింది కథలోని మహిళ అందుకు తగిన ఉదాహరణ.

ఒక గ్రామంలో ఓ పేదమహిళ ఉంది. ధనవంతుల ఇళ్ళల్లోని స్త్రీలను చూస్తూ ఓ విధమైన ఆరాటంతో ఆమె పెరిగింది. సౌకర్యవంతమైన ఇల్లు లేదు; ఖరీదైన దుస్తులు లేవు; ఇష్టపడిన ఆహారాన్ని తినేందుకు కుదరదు; నవ్వుతూ మాట్లాడేందుకు స్నేహితురాళ్లు లేరు; నిత్యం ఆమె శోకసముద్రంలోనే మునిగిపోతుంటుంది.

ఈ విషయాన్ని గమనించిన ఒక దేవత, ఆమె ముందు ప్రత్యక్షమయ్యింది. ''నీకొక వరాన్ని ఇస్తాను. ఏం కావాలో అడుగు''అని చెప్పింది. దేవతను చూసిన ఆ యువతి ఆనందపారవశ్యురాలైపోయింది. దేవతకు భక్తితో నమస్కరించి, కృతజ్ఞతలను తెలియజేసి, ఏమి వరాన్ని కోరుకోవాలని ఆలోచించింది. ఇల్లు, నగలు, దుస్తులు, కాలక్షేపం కోసం తగిన సౌకర్యాలు అంటూ వేటిని గురించి ఆలోచించినప్పటికీ, అన్నీ ముఖ్యమైనవిగానే అనిపించాయి. ఎంతసేపు ఆలోచించినప్పటికీ, ఎటువంటి నిర్ణయాన్ని తీసుకోలేకపోయింది.

ఆ యువతి పరిస్థితి దేవతకు అర్థమయ్యింది. వెంటనే ''కలత చెందకు, నీకొక విభిన్నమైన వరాన్ని ఇస్తాను. దాని ప్రకారము, ఒక్కొక్కరోజు నువ్వు కోరుకునే కోరిక ఒకటి నెరవేరుతుంది. రోజూ నిద్రలేవగానే, నువ్వు ఏమి కోరుకుంటావో, అది నెరవేరుతుంది''అని వరాన్ని అనుగ్రహించి, సదరు దేవత అదృశ్యమైపోయింది.

ఆ యువతి అమితానందంతో మరుసటిరోజు ఉదయాన్నే నిద్రలేవగానే, 'ప్రక్కనున్న నగరంలో ఒక పెద్ద భవంతి కావాలి'అని కోరుకుంది. ఈవిధంగా ఒక్కొక్కరోజు సౌకర్యాలు లభిస్తుండటంతో, ఒక

ఆడంబరమైన భవంతిలో సకల సౌకర్యాలతో కుటుంబసభ్యులతో కలసిపోయి జీవించసాగింది. రోజూ కొత్త కొత్త సౌకర్యాలు ఆమెకు లభిస్తూనేవున్నాయి. ప్రారంభదశలో ఇవన్నీ ఆ యువతికి అమితమైన సంతోషాన్ని అందించాయి.


రోజులు గడిచేకొలదీ ఆమె కొన్ని సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. పనివాళ్లు ఏవేవో వస్తువులను దొంగిలించుకుని వెళ్ళసాగారు. బంధువులు ఆమెను గురించి ఏవేవో కొన్ని కట్టుకథలను మాట్లాడుకోసాగారు. కొత్తగా వచ్చిన స్నేహితురాళ్ళు ఆమె నుంచి ఎక్కువ వస్తువులను అందుకునేందుకు ఎదురుచూడసాగారు. కొంత మంది పెద్ద మనుషులు వచ్చి, 'రేపు మాకోసం ఈ వరాన్ని కోరుకోవాలి'అంటూ బెదిరిస్తూ, ఆనతులు ఇవ్వసాగారు. ఈవిధంగా కొత్త కొత్త సమస్యలను ఎదుర్కొంటున్న ఆమెకు, ప్రశాంతత కనుమరుగైపోయింది. ఒక్కొక్కరోజు తెల్లవారుతున్నప్పుడు, ఆమెకు సంతోషం కంటే భయాందోళనలే చుట్టుముట్టసాగాయి.

చివరగా ఒకరోజు దేవతను ప్రార్థించి, ''నాకు ఒకే ఒక వరాన్ని అనుగ్రహించండి. ఇంతకుముందు నేను ఏవిధంగా జీవించానో, ఆ ప్రశాంతమైన జీవితాన్ని నాకు అనుగ్రహించండి. నా కలలన్నీ కలలుగానే ఉండిపోనీయండి''అని వేడుకుంది. అందుకు దేవత 'తథాస్తు' అని దీవించి అదృశ్యమైపోయింది.

సరైన కలలను వెదక్కుండా ఉన్నట్లయితే సమస్యలే మిగులుతుంటాయి. అదేవిధంగా ఆ కలలు ఇతరులతో సంబంధంలేని కలలుగా ఉండాలి. ఆవిధంగా లేకపోవడం వలన ఒక రాజు పలువిధాలైన సమస్యలను ఎదుర్కోవడం జరిగింది.

ఒకరోజు రాజు కలలో దేవత ప్రత్యక్షమయ్యింది. ''నువ్వు కోరుకునే వరాన్ని నేను అనుగ్రహిస్తాను. రేపటిలోపు ఆ విషయమై ఒక నిర్ణయాన్ని తీసుకుని, కళ్ళు మూసుకుని కోరుకున్నట్లయితే, అది నెరవేరుతుంది''అని చెప్పింది.

ఉదయాన్నే నిద్రలేచి, తన మంత్రుల్ని పిలిపించి, ఈ విషయమై సలహాను ఇవ్వవలసినది అంటూ ఆనతిచ్చాడు. వారిలో ప్రధానమంత్రి, ''నాకు ఒకటి అనిపిస్తోంది మహారాజా! మన దేశ ప్రజలందరూ అనుకున్నది, అనుకున్నవిధముగా నెరవేరాలనే వరాన్ని కోరుకోండి. అందరికీ వాళ్ళు అనుకున్నవి లభిస్తాయి. తద్వారా మన రాజ్యం బలమైనదిగా మారిపోతుంది. ఈ ప్రపంచంలో 'అనుకున్నవి జరిగే ఒకే ఒక దేశం'అనే గొప్పదనము మనకు లభిస్తుంది''అని చెప్పాడు.



కొత్తగా బాధ్యతలను స్వీకరించిన ఒక మంత్రి, ''ఆవిధమైన వరాన్ని కోరుకోవద్దు మహారాజా! అది విపరీతమైన పరిణామాలను కలిగిస్తుంది''అని అడ్డుకున్నాడు. అయితే మిగతా మంత్రులు అందరూ, ''నువ్వు కొత్తగా బాధ్యతలను స్వీకరించావు. అసలు నీకేమి తెలుసు?''అంటూ అతడిని అడ్డుకున్నారు. ఆలోపు రాజు కళ్ళు మూసుకుని, వరాన్ని కోరుకున్నాడు.

ఆ తదనంతరం దేశమంతటా పలు మార్పులు ఏర్పడ్డాయి. అకస్మాత్తుగా గుడిసెలన్నీ పెద్ద పెద్ద భవంతులుగా మారిపోయాయి. అందరి శరీరాలు నగలతో అలంకరించినట్లయ్యింది. వృద్ధులు యువకులుగా, వృద్ధురాళ్ళు యువతులుగా మారిపోయారు. రోగులు ఆ యా రోగాల నుంచి బయటపడ్డారు. బీడు భూములన్నీ పంటభూములుగా మారిపోయాయి. కొందరికి రెక్కలు మొలిచి, ఆకాశంలో ఎగురుకుంటూ వెళ్ళసాగారు. అందరూ 'మనం అనుకుంటున్నది జరుగుతుంది'అనే విషయాన్ని అర్థం చేసుకున్నారు.

ఆ తదనంతరము విపరీతమైన సంఘటనలు జరుగసాగాయి. ఈర్ష్యాపరులు 'నా శత్రువు ఇల్లు కూలిపోవాలి'అనుకున్నారు. ఫలితముగా ఎన్నెన్నో భవనాలు నేలమట్టమైపోయాయి. కొందరు అకస్మాత్తుగా బిచ్చగాళ్లుగా మారిపోయి వీధిన పడ్డారు. పలువురు విపరీతమైన రోగాల బారిన పడ్డారు. ఈవిధముగా రాజ్యమంతా పగ, ఈర్ష్యా ద్వేషాలతో నిండిపోయింది. రాజుగారిని ఈవిధమైన కోరికను కోరమని సలహా ఇచ్చిన ప్రధానమంత్రి, రాజును తరుమగొట్టి, తను రాజుగా మారిపోవాలని కోరుకున్నాడు. అది జరిగింది. పాత మహారాజు 'ప్రాణాలను దక్కించుకుంటే చాలు' అని అనుకుంటూ రాజభవనాన్ని వదిలేసి పారిపోయాడు. అయితే, 'ఆ వరాన్ని కోరుకోవద్దు' అని రాజుగారికి సలహా ఇచ్చిన కొత్త మంత్రి రాజుగారిని కాపాడటం జరిగింది. ''మహారాజా! 'ఎవ్వరూ అనుకున్నది నెరవేరకూడదు. అందరూ పాతస్థితికి చేరుకోవాలి' అని కళ్ళు మూసుకుని వరాన్ని కోరుకోండి. ఆ దేవతకు మీ పరిస్థితి అర్థమవుతుంది. ఆమె మీ అభ్యర్థనను నెరవేరుస్తుంది''అని చెప్పాడు. ఆ రాజు ఏమాత్రం ఆలస్యము చేయకుండా ఆవిధమైన వరాన్ని కోరుకున్నాడు. రాజ్యం పాత స్థితికి చేరుకుంది.

ఏ ఒక్కరి జీవితాలను ఇబ్బంది పెట్టనివిధంగా, ఇతరులకు కష్టనష్టాలను కలిగించని కలలే అందమైనవి, నెరవేర్చుకునేందుకు తగినవి.

మీ ఇంటికే రావలెనా? రావాలనుకుంటున్నారా?

# తేటతెలుపు

## చందాదారులుగా మారిపోండి!



'ఉన్నతమైన భావనలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపించాలి' అనే గొప్ప లక్ష్యంతో అత్యంత విలువైన వ్యాసాలను వరుసక్రమంలో ప్రచురిస్తోంది తేటతెలుపు. ఈ మాసపత్రిక ప్రతి ఒక్క కుటుంబంలో భద్రంగా పెట్టుకునే బొక్కెసంలాగ విరాజిల్లుతోంది.

**ఒక సంవత్సర చందా రూ.200**
**రెండు సంవత్సరాల చందా రూ.380**

చెక్కు/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపించవచ్చు **VENMAII** అనే పేరిట చెక్కు/డి.డి పంపించవచ్చు. వెనుక మీ పేరు, చిరునామాను వ్రాయండి.

లేక

VENMAII అనే బ్యాంకు ఖాతాకు (A/C No : 1809135000000299, Karur Vysya Bank, Tirupur SR Nagar Branch - IFSC : KVBL0001809) డబ్బును చెల్లించి, దాని యొక్క నకలు ప్రతిని ఫారంతో పాటు పంపించాలి.

- మనియార్డర్లు స్వీకరించబడవు.
- రామ్‌రాజ్ షోరూములన్నింటిలో మీ చందాలను చెల్లించవచ్చు.

**VENMAII**
10, Sengunthapuram, Mangalam Road, Tirupur-641604.
email: venmaii@ramrajcotton.net

చందాలను చెల్లించేందుకు, తేటతెలుపు పత్రికలను మొత్తంగా కొనుక్కునేందుకు సంప్రదించండి :
ఫోన్ :
0421–4304106, 98422 74137

## ఒకే నిముషంలో తేటతెలుపు చందాదారులుగా మారిపోవచ్చు!

మీ చందాను PhonePe G Pay Net transfer ద్వారా చెల్లించండి.

UPI పరివర్తన ద్వారా మొబైల్ ఫోన్ ద్వారా వెన్‌మై బ్యాంకు ఖాతాకు చందా మొత్తాన్ని చెల్లించవచ్చు. వెన్‌మై UPI id: kvbupiqr.75626@ kvb

Bharat QR code సౌకర్యము ఉన్న మొబైల్ బ్యాంకింగ్ యాప్ ఉన్నవారు, అందులో ఇక్కడ ఉన్న వెన్‌మై బ్యాంక్ ఖాతా QR code - ను స్కేన్ చేసి చందా చెల్లించవచ్చు.

డబ్బు చెల్లించినందుకుగాను బ్యాంకు సమాచారాన్ని Forward చేయండి. దానితోపాటూ మీ యొక్క పూర్తి చిరునామాను, మీ చరవాణి ద్వారా వాట్సాప్ చేయండి. చరవాణి సంఖ్య : 98422 74137

**బ్యాంకు ఖాతా వివరాలు : Venmaii**
**A/C No: 1809135000000299**
**Karur Vysya Bank,Tirupur SR Nagar Branch**
**IFSC Code: KVBL0001809.**

## విద్యార్థి/విద్యార్థినులకు ప్రత్యేక తగ్గింపు



(6 వ తరగతికి పైగా చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఈ తగ్గింపు అందించబడుతోంది. చందాను చెల్లిస్తున్నప్పుడు విద్యార్థినీవిద్యార్థుల గుర్తింపు అట్ట యొక్క నకలు ప్రతిని జతచేసి పంపించాలి).

| ఒక సంవత్సర చందా : | రెండు సంవత్సరాల చందా : |
|---|---|
| రూ. ~~200~~ రూ.125 మాత్రమే. | రూ. ~~380~~ రూ.250 మాత్రమే. |

## సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక తగ్గింపు




(60 యేళ్ళు పైబడినవారికి ఈ తగ్గింపు అందించబడుతోంది. పుట్టినతేదికి సంబంధించిన తగిన ఆధారంతో కూడిన నకలు ప్రతిని జత చేసి పంపించాలి).

| ఒక సంవత్సర చందా : | రెండు సంవత్సరాల చందా : |
|---|---|
| రూ. ~~200~~ రూ.125 మాత్రమే. | రూ. ~~380~~ రూ.250 మాత్రమే. |

రామ్‌రాజ్ షోరూములలో రూ.10,000 లకు పైగా దుస్తులను కొనుక్కునేవారికి
**ఒక సంవత్సర చందా బహుమతిగా అందించబడుతుంది.**



Owned, Published by K.R. NAGARAJAN, Published from 10, Sengunthapuram Mangalam Road, TIRUPUR - 641 604 & Printed by B. ASHOK KUMAR at RATHNA OFFSET PRINTERS, 40, Peters Road, Royapettah, Chennai - 600 014. Editor : T.J. GNANAVEL




SUKRA® SUPER FINE COTTON VESTS | RISE-UP® Premium Banians | ROMEX® BANIANS | BRIEF | TRUNKS | COMPACT® PREMIUM COTTON RIB VESTS | Breeze® Eye Let Vests | WinStripe® STRIPED BANIANS | ARCHERY® Gym Vest | ACOSTE® BANIANS | BRIEF | TRUNKS

suriya® RICH COTTON BRIEF | udaya® RICH COTTON BRIEF | minar® FINE COTTON BRIEF | merc® MERCERISED BRIEF | target® FINE TRUNKS | softex® FINE TRUNKS | imaxs® RIB TRUNKS | ARROW® RIB TRUNKS | VINTRACK® FINE TRUNKS

Available @ Ramraj Showrooms & All leading textile shops | Shop online @ www.ramrajcotton.in

Theata Telupu Monthly - Postal Registration No.TN/TRU/29/2023-2025. Registered with the Registrar of Newspapers for India under
No.TNTEL/2017/74075. Day of Publishing : 01-06-2024. Posted at Tirupur BPC on 5th of every month.

